# సూర్య

నేటి దినపత్రిక

18వ

www.suryaa.com

ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా

బుధవారం,12 మార్చి 2025 | 8 పేజీలు


## ఎమ్మెల్సీ అభ్యర్థి బీద రవిచంద్రను కలిసిన కొవ్వలి నాయుడు



**విజయవాడ/నర్సాపురం,మేజర్‌న్యూస్:** ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాయలసీమ రీజనల్ కోఆర్డినేటర్ బీద రవిచంద్ర యాదవ్‌ని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కొవ్వలి యతిరాజా రామ్మోహన్ నాయుడు మర్యాదపూర్వకంగా కలిశారు. విజయవాడలోని ఆయన కార్యాలయం లో పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు ఉన్నారు.

# 15న సీఎం తణుకు రాక

**- స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్రలో పాల్గొననున్న చంద్రబాబు - సభా ప్రాంగణం, హెలిప్యాడ్ ప్రాంతాల పరిశీలన**







**తణుకు,మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తణుకు పట్టణంలో జరిగే స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొనేందుకు ఈ నెల 15వ తేదీన రానున్నారు. ఈ మూడవ శనివారం నిర్వహించే కార్యక్రమాన్ని సింగిల్ యూస్డ్ ప్లాస్టిక్ నిషేధం అనే స్లోగన్ తో నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా మంగళవారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి,జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అద్నాన్ నయీం అస్మి సంయుక్తంగా శ్రీ ముళ్ళపూడి వెంకటరాయ మెమోరియల్ పాలిటెక్నికల్ కాలేజ్‌లో హెలిపాడ్, ఆడిటోరియం, జాస్తి సీతామహాలక్ష్మి బాలికోన్నత పాఠశాలలో పార్కింగ్ ప్రదేశం,జిల్లా పరిషత్ బాలుర హై స్కూల్ నందు ప్రజా వేదిక,స్టాల్స్ ప్రదర్శనకు ప్రాథమికంగా స్థలాల పరిశీలన చేయడం జరిగింది. బుధవారం ఆయా ప్రాంతాలను ముఖ్యమంత్రి కార్యాలయం సెక్యూరిటీ వింగ్ పరిశీలన చేసిన అనంతరం ఖరారు చేయడం జరుగుతుంది. పాలిటెక్నిక్ కళాశాలలోని ఆడిటోరియం నందు సుమారు 300 మంది పార్టీ ప్రతినిధులతో నిర్వహించనున్న ముఖాముఖి కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొననున్నారు. జడ్పీ స్కూల్ నందు సభ ప్రాంగణంలో సుమారు 3వేలమందితో ఏర్పాటు చేయనున్న పబ్లిక్ సమావేశంలో రాష్ట్ర ముఖ్యమంత్రి సమావేశమై ప్రసంగించను న్నారు. అదే ప్రాంగణంలో ప్లాస్టిక్ ప్రత్యామ్నాయ వస్తువుల ప్రదర్శన స్టాల్స్‌ను సందర్శించనున్నారు.

**- పర్యటన ఏర్పాట్లపై సమీక్ష -** స్థల పరిశీలన అనంతరం తణుకు మున్సిపల్ కార్యాలయం సమావేశ మందిరం నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి వివిధశాఖలఅధికారులతో సమావేశమై ముఖ్య మంత్రి పర్యటన ఏర్పాట్లపై సమీక్షించారు. ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని ఆదేశించారు. తణుకు పట్టణంలో పారిశుద్ధ్యం నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు. బారికేడింగ్‌కు ఏర్పాటుకు అవసరమైన ప్రాంతాలను గుర్తించి త్వరితగతిన పూర్తి చేయాలని, హెలిప్యాడ్‌ను సిద్ధం చేయాలని ఆర్అండ్‌బి అధికారులకు సూచించారు. విద్యుత్తుకు ఎటువంటి అంతరాయం కలగకుండా అవసరమైన విద్యుత్ లైన్స్ ఏర్పాటు

- తరువాయి 2లో..



## అసంపూర్తిగా ఉన్న గృహాల కోసం అదనపు ఆర్థిక సహాయం

**- ఎస్సీలు, బీసీలకు రూ.50 వేలు,ఎస్టీలకు రూ.75 వేలు, పివిటిజి లకు 1లక్ష ఏప్రిల్‌లోగా నిర్మాణాలు పూర్తి చేసుకున్న వారికి అదనపు లబ్ధి**

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** స్వర్ణాంధ్ర - 2047 విజన్ సాకారంలో భాగంగా 2029 నాటికి అందరికీ ఇల్లుఏర్పరచాలనే ధృఢ నిశ్చయంతో అసంపూర్తి ఇళ్ల నిర్మాణాల పూర్తికి ప్రభుత్వం చర్యలు చేపట్టిందని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి తెలిపారు. ఇందులో భాగంగా పీఎంఏవై 1.0లో ఇల్లు మంజూరై. ఇంకనూ వివిధదశలలో నిర్మాణంలో ఉన్న బీసీ,ఎస్సీ,ఎస్టీలకు యూనిట్ విలువకు అదనంగా ఆర్థిక సహాయం అందించాలని ప్రభుత్వం సంకల్పించిందన్నారు. ఇందులో భాగంగా ప్రభుత్వ ఉత్తర్వులు జివో నెం.9 ను మంగళవారం 10వ తేది విడుదల చేయడమైనదన్నారు. జిల్లాలో దాదాపు 49,436 వేల మంది బీసీ, ఎస్సీ, ఎస్టీల గృహాలు వివిధ దశలలో నిర్మాణాలు అసంపూర్తిగా ఉన్నాయన్నారు. బి.సి.లు 27,150, ఎస్సీలు 18,452,ఎస్టీలు 3,293,పివిటిజిలు(ఆదివాసి గిరిజనులు) 541 మంది, లబ్దిదారులు ఉన్నట్లు

- తరువాయి 2లో..

## కేంద్ర హెూం మంత్రి అమిత్ షాతో ఎంపీ మహేష్ కుమార్ భేటీ



**దిల్లీ/ ఏలూరు,సూర్యబ్యూరో :** కేంద్ర హెూం మంత్రి అమిత్ షాను ఎంపీ పుట్టా మహేష్ కుమార్ మర్యాద పూర్వకంగా కలిశారు. పార్లమెంట్ సమావేశాల సందర్భంగా లోక్ సభ నుంచి మంగళవారం బయటకి వస్తున్న సమయంలో కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షాను ఎంపీ కలిశారు. ఎన్డీఏ ప్రభుత్వంఅధికారంలోకి వచ్చిన తర్వాత తన నియోజక వర్గంలో చేపట్టిన అభివృద్ధి పనుల వివరాలను ఎంపీ మహేష్ కుమార్ కేంద్ర హెూం మంత్రికి వివరించారు. పార్లమెంట్ నియోజకవర్గం అభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తానని కేంద్ర హెూంమంత్రి అమిత్ షా ఎంపీకి హామీ ఇచ్చారని తెలిపారు.

## రుణ పరిమితి రూ.3 లక్షల నుండి 5 లక్షలకు పెంచినందుకు ఎస్‌పికి కృతజ్ఞతలు

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** జిల్లా పోలీస్ కో-ఆపరేటివ్ సొసైటీ రుణ పరిమితి 3 లక్షల నుండి 5 లక్షలకు పెంచిన ఏలూరు జిల్లా ఎస్పీ కె ప్రతాప్ శివ కిషోర్‌కి జిల్లా పోలీస్ కో-ఆపరేటివ్ సభ్యులు పుష్పగుచ్ఛం అందించి కృతజ్ఞతలను తెలిపారు. జిల్లా పోలీస్ కో-ఆపరేటివ్ సొసైటీ ద్వారా పోలీసు ఉద్యోగులకు అవసరాల కొరకు అందించబడుతున్న రుణ పరిమితిని రూ. 3లక్షల నుంచి రూ. 5లక్షల వరకు పెంచుతూ జిల్లా పోలీస్ అధికారి నిర్ణయం తీసుకున్నారు. ఈ పెంపుతో జిల్లాలో విధులు నిర్వహిస్తున్న పోలీసు సిబ్బందికి ఆర్థికంగా మరింత మద్దతు లభించ నుంది. అత్యవసర అవసరాలు, పిల్లల విద్య, వైద్యం,గృహ అవసరాలు వంటి ఖర్చులకు ఇది ఉపయోగపడుతుంది అని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్పీ సూచిస్తూ, పోలీసు సిబ్బందికి ఆర్థిక భరోసా కల్పించడమే తమ లక్ష్యమని తెలిపారు. రుణ మంజూరుకు సంబంధించిన వివరాలకు సంబంధిత అధికారులను సంప్రదించాలని



సూచించారు. జిల్లా ఏఆర్ డిఎస్పీ చంద్రశేఖర్, ఎస్.బి ఇన్స్పెక్టర్ మల్లేశ్వర రావు ,ఆర్.ఐపవన్‌కుమార్ ,పోలీస్ కోపరేటివ్ సెక్రెటరీ శ్రీనివాసరావు, శానం రమేష్ బాబు, శ్రీ రామ్,సభ్యులు జిల్లా ఎస్పీని కలిశారు.

# ఎంఎస్ఎంఇ సంస్థలకు ఇన్సెంటివ్స్ సకాలంలో ఇవ్వాలి

**– శాసనమండలిలో ప్రసంగించిన వైసిపి ఎమ్మెల్సీ రవీంద్రనాద్**



**అమరావతి/తణుకు,మేజర్ న్యూస్ :** ఎంఎస్ఎంఇ సంస్థలకు ఇన్సెంటివ్స్ సకాలంలో ఇవ్వాలని, దీనికి తోడు ప్రభుత్వ పథకాలపై పూర్తి అవగాహన గ్రామీణ ఎంఎస్ఎంఇ సంస్థకు చేరాలని శాసనమండలిలో వంక రవీంద్రనాద్ సూచించారు. ఇన్సెంటివ్స్ ఇచ్చే విషయంలో పూర్తి ట్రాన్సరెన్సీ ఉండాలని , ముందుగా శాంక్షన్ ఆయనవి, ముందుగా ఇవ్వాలని సూచించారు. గత ప్రభుత్వం లో జగనన్న బడుగు వికాసం పథకంలో అనేక ఎస్సీ,ఎస్టీ, ఓబీసీ వర్గాలకు చెందిన ఎంఎఎంఇలు బస్ లు కొనుగోలుచేసుకొని,ఆర్టీసీ ద్వారా రూట్ లలో తిప్పుకుంటున్నారు. వీరికి ప్రభుత్వం ఇచ్చే రాయితీ 50శాతం వెంటనే చెల్లించాలి అని,ఇది ఆలస్యం ఐయితే పేద వర్గాలకు చెందిన ఎంఎఎంఇ లు ఆర్థికంగా నష్ట పోయే ప్రమాదం ఉందని వైసిపి ఎమ్మెల్సీ రవీంద్రనాద్ ఆందోళన వ్యక్తం చేశారు.కౌన్సిల్ లో ప్రవేశ పెట్టే బిల్స్ అప్పటికప్పుడు ఇవ్వడం మూలంగా, బిల్స్ పై సూచనలు, సలహాలు ఇవ్వడానికి అవకాశం లేదని,ఇకనుండి బిల్స్ పేపర్స్ ను ముందుగా కౌన్సిల్ సభ్యులకు సర్కులేట్ చేయాలని రవీంద్ర నాథ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# 14 మంది ఉద్యోగాలకు ఎంపిక

**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్ :** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, సీడాప్ , జిల్లా ఉపాధి కార్యాలయం సంయుక్త అధ్వర్యంలో ఎన్ఏసి ట్రెనింగ్ సెంటర్, జంగారెడ్డిగూడెంలో 11వ తేదీ మంగళవారం నిర్వహించిన జాబ్ మేళా 35 మంది యువత హాజరు కాగా 14 మంది వివిధ కొలువులకు ఎంపిక చేసినట్లు ఏలూరు జిల్లా నైపుణ్యభివృద్ధి సంస్థ అధికారి ఎన్. జితేంద్ర బాబు, తెలిపారు. ఈ జాబ్ మేళా లో అపోలో ఫార్మసీ, పొట్లం కంపెనీల ప్రతి నిధులు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో డి.ఇ.ఓ మధు భూషణ్ రావు, ఎట్క .పి ప్రవీణ్, ఎన్.ఎ.సి ఇన్చార్జి ఐ.పెద్దిరాజు, జిల్లా ప్లేసిమెంట్ అధికారి కె.ప్రవీణ్ ,కోఆర్డినేటర్ నాగరాజు, పాల్గొన్నారు.

## నేడు ఘనంగా జరుపనున్న వైస్సార్సీపీ ఆవిర్భావ దినోత్సవం

**– భారీగా పాల్గొనాలని కార్యకర్తలకు పిలుపు**

**రావులపాలెం, మేజర్న్యూస్ :** మార్చ్ 12వ తేదీ బుధవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు కొత్తపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు చిర్ల జగ్గిరెడ్డి అధ్యక్షతన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువత పోరు కార్యక్రమం మరియు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమన్ని నిర్వహించనున్నట్లు మంగళవారం మాజీ శాసన సభ్యులు చిర్ల జగ్గిరెడ్డి ఒక ప్రకటన విడుదల చేసారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకుని ఉదయం 9 గంటలకి రావులపాలెం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద పార్టీ జెండా ఆవిష్కరణ చేసుకుని అనంతరం అక్కడి నుండి ర్యాలీగా బయలుదేరి కొత్తపేట ఏరియా ప్రభుత్వ హాస్పిటల్ నందు పార్టీ ఆవిర్భావలి దినోత్సవం సందర్భంగా గర్భిణీ స్త్రీలకు, వృద్ధులకు, పేషెంట్లకు వస్త్రాలు, దుప్పట్లు మరియు పండ్లు పంపిణీ చేసి అనంతరం అక్కడినుండి ర్యాలీగా బయలుదేరి అమలాపురం కలెక్టర్ కార్యాలయం వద్దకి వెళ్లి యువత పోరు కార్యక్రమం వినతిపత్రం అందజేస్తారని ఆయన పేర్కొన్నారు. ఈకార్యక్రమం నకు నియోజ కవర్గం నలుమూలల నుండి నాయకులు, కార్యకర్తలు, చిర్ల అభిమా నులు అందరూ విచ్చేసి కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా కోరారు.

## జనసేన ఆవిర్భావ సభకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం

**– ఇతర రాష్ట్రాల నుండి సభకు వచ్చేవారికి తగిన వసతులు కల్పించాం**

**– ఏపీ టిడ్కో చైర్మన్, జనసేన జాతీయ మీడియా ఇన్చార్జ్ వేములపాటి అజయ్ కుమార్**

**పిఠాపురం, మేజర్న్యూస్ :** ఈనెల 14వ తేదీన చిత్రాడలో జరగనున్న జనసేన ఆవిర్భావ సభకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసామని ఏపీ టిడ్కో చైర్మన్, జనసేన పార్టీ జాతీయ మీడియా ఇన్చార్జ్ మరియు జనసేన సీనియర్ నాయకులు వేములపాటి అజయ్ తెలిపారు. స్థానికంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... 12వ ఆవిర్భావ దినోత్సవ సభ పిఠాపురం నియోజకవర్గంలో జరుపుకోవడం ఒక చారిత్రాత్మక ఘట్టమని, పార్టీ స్థాపించిన నాటి నుండి అనేక ఒడిదుడుకులు ఎదుర్కొన్నామన్నారు. ఎన్నికల్లో 100% స్ట్రైక్ రేట్ సాధించడం జరిగిందన్నారు. ఎన్నికల్లో కూటమి గెలుపు కేంద్రంలో ఎన్ డి ఎ అధికారంలోకి రావడంలో ఒక ప్రధాన భూమిక పోషించిందని, ఎన్నికల్లో తమను ఈ రాష్ట్ర ప్రజలు స్వాగతించారని, పవన్ ప్రాతినిధ్యం వహిస్తున్న పిఠాపురంలో పార్టీ ఆవిర్భావ సభ జరగనుండడంతో దేశవ్యాప్తంగా ఉన్న జనసేన నాయకులు కార్యకర్తలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఆవిర్భావ సభకు దేశ నలుమూల నుంచి రానున్న జనసైనికుల కోసం అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. పిఠాపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ మర్రెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ... ఎన్నడూ కనీ వినీ ఎరుగని రీతిలో పండగ వాతావ రణంలో జనసేన పార్టీ ఆవిర్భావ సభ జరగబోతుందని, పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశాలతో... జనసేన పార్టీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జనసేన పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు గత పది రోజులుగా ఏర్పాట్లను దగ్గరుండి పర్యవేక్షిస్తున్నామని, అధినేత ఆదేశాలతో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసామని తెలిపారు.
ఈ పాత్రికేయ సమావేశంలో...
టీఎస్ ఎన్ రాజు చోడవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ పిఎస్ఎన్ రాజు, జనసేన నాయకులు పిల్లా శ్రీధర్, ఊటా నాని బాబు, పిల్లా శివశంకర్ మరియు ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నవోదయలో మహిళా దినోత్సవ వారోత్సవాలు

**– ఎస్సై మౌనికకు ఘన సన్మానం**

**పెద్దాపురం రూరల్,మేజర్న్యూస్ :** పెద్దాపురం పట్టణంలోని పిఎం శ్రీ జవహర్ నవోదయ విద్యాలయలో మహిళా దినోత్సవ వారోత్సవాలు ప్రిన్సిపాల్ కాటా రామకృష్ణ ఆధ్వర్యంలో జరిగాయి. మంగళవారం పెద్దాపురం ఎస్సై వి.మౌనికను ఈ వారోత్సవాలకు ఆహ్వానించి, ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్సై మౌనిక విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ ట్రాఫిక్ నిబంధనలు, ట్రాఫిక్ సేఫ్టీ, మహిళా రక్షణ, మహిళలకు చెందాల్సిన హక్కులను గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో బి.శ్రావణి, రాజ్యలక్ష్మీ, బ్రాహ్మణత, శ్రీనివాసరావుతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

# రైతులు నూతన సాంకేతిక విధానాలు పెంపొందించుకోవాలి

**– డాక్టర్ మాగంటి శేషుమాధవ్**

**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** ఏజెన్సీలో గిరిజన రైతులు నూతన సాంకేతిక విధానాలు పెంపొందించుకోవాలని సి టి ఆర్ ఐ వారి జాతీయ వాణిజ్య వ్యవసాయ పరిశోధన సంస్థ డైరెక్టర్ డాక్టర్ మాగంటి శేష్ మాధవ్ అన్నారు.

మంగళవారం మండలంలోని జడ్డంగి గ్రామంలో గ్రామ సర్పంచ్ కొంగర మురళీకృష్ణ అధ్యక్షతన జీడి మామిడి తోటలు, మామిడి తోటలు పెంపకం సస్య రక్షణ పై గిరిజన రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గత కేంద్ర పొగాకు పరిశోధన సంస్థ ప్రస్తుతం మిరప, పసుపు, అశ్వగంధ, ఆముదం వంటి వంటలు పొగాకు పంటలతో పాటు పరిశోధనలు మొదలు పెట్టినట్లు డైరెక్టర్ శేషు మాధవ్ తెలిపారు.
భారత వ్యవసాయ పరిశోధన మండలి ఇటీవలే ఈ సంస్థను జాతీయ వాణిజ్య పరిశోధన సంస్థగా రూపాంతరం చేశారన్నారు. జిల్లాలోని గిరిజన ప్రాంతాల్లో జీడి మామిడి పంట అధిక విస్తీర్ణంలో సాగు చేస్తున్నారని కాగా ఈ పంటకు ఎరువులు తగినంతగా అందించలేకపోతున్నారని దీంతో దిగుబడులు గణనీయంగా తగ్గిపోతున్నాయని మాధవ్ స్పష్టం చేశారు. జీడి మామిడి తోటలో ఎండు కొమ్మలను కత్తిరించి, కనీసం రెండుసార్లు ఇమిడా క్లో ప్రైడ్ వంటి పురుగు మందులను రైతులు రెండు సార్లు స్ప్రే చేయాలన్నారు. టీ దోమను, కాండం తొలుసు పురుగుల నుఅరికట్టవచ్చు అన్నారు. గిరిజన ఉప ప్రణాళిక చైర్మన్ డాక్టర్ కె సుమన్ కళ్యాణి మాట్లాడుతూ జీడి మామిడి ప్రతి ఎకరానికి 70 నుండి80 మొక్కలు రైతులు పెంచడం జరిగిందని ఒక్కొక్కకు మొక్కకు 750 గ్రాములునుండి కేజీ వరకు పిండి వేయాల్సి ఉంటుంది అన్నారు. అలానే అంతర పంటలు పండించుకోవచ్చు అన్నారు.
ఎండు కొమ్మలు కత్తిరించుకొని ఎరువులు సక్రమంగా వేసుకోవాలని ఆమెతెలిపారు. .అలానే సర్పంచ్ మురళీకృష్ణ, జెడ్పిటిసి జ్యోతి, గణజాల తాతారావు తదితరులు రైతులను ఉద్దేశించి ప్రసంగించారు. అనంతరం 50 మంది రైతులు కు ఎరువులు అందజేశారు.

# 15న సీఎం తణుకు రాక

మొదటిపేజీ తరువాయి

చేయడంతో పాటు, జనరేటర్లను కూడా సిద్ధంగా ఉంచాలనివిద్యుత్శాఖ అధికారులను ఆదేశించారు. భోజన ఏర్పాట్లను డీఎస్ఓ,డి.ఎంలు పర్యవేక్షించాల న్నారు.ఎండ తీవ్రత హెచ్చుగా ఉంటున్నందున సభా ప్రాంగణంలో త్రాగునీరు, మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేయాలని ఆదేశించారు.ఈ పర్యటనలో జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్అద్నాన్ నయీం అస్మి,జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్రెడ్డి, అడిషనల్ ఎస్పీ వి.భీమారావు, తాడేపల్లిగూడెం, నరసాపురం ఆర్డీవోలు కతీబ్ కౌసర్ భానో,దాసిరాజు,డి.ఎస్.పి డి.విశ్వనాథ్, మున్సిపల్ కమిషనర్ టి.రాంకుమార్, తహసిల్దార్ డివివిఎస్ అశోక్ వర్మ,పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్.తులసీరాధ, హెడ్మాస్టర్లు కే.పద్మావతి, పి.వరలక్ష్మి, స్థానిక నాయకులు టి.మారుతీ రావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు ఉన్నారు.

# అసంపూర్తిగా ఉన్నగృహాల కోసం అదనపు ఆర్థిక సహాయం

మొదటిపేజీ తరువాయి

గుర్తించడంజరిగిందన్నారు. గృహనిర్మాణం పూర్తికి యూనిట్ విలువ రూ. 1.80 లక్షలకు అదనంగా ఎస్సీలు, బీసీలు అందరికీ రూ. 50వేలు,ఎస్టీలకు రూ. 75వేలు,పివిటిజి(ఆదివాసి గిరిజను లకు)లక్షరూపాయల చొప్పున ఆర్థిక సహాయాన్ని రాష్ట్ర ప్రభు త్వం అదనంగా అందిస్తుందని తెలిపారు. అయితే వీటి నిర్మాణా లను ఏప్రిల్ 2025 లోగా నిర్మాణాలు పూర్తి చేసుకోవాలన్నారు. నిర్మాణం పూర్తి చేసుకొనే దశల వారీగా అదనపు మొత్తాన్ని లబ్ధిదారుల ఖాతాకు నేరుగా జమ చేస్తారన్నారు. ఈ మేరకు లబ్ధిదారులు ఇల్లు పూర్తి చేసుకోవడానికి తక్షణమే అవసరమైన చర్యలు తీసుకోవాలని హౌసింగ్ పీడీ జి.సత్యనారాయణను కలెక్టర్ ఆదేశించారు. అలాగేగృహనిర్మాణ సిబ్బంది, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, వార్డు ఎమెనిటీస్, ఎంపిడివోలు, మున్సిపల్ కమీషనర్లు ఈ విషయాన్ని విస్తృతంగా ప్రచారం చేసి లబ్ధిదారులు త్వరితగతిన ఇండ్ల నిర్మాణం పూర్తి చేసుకునేలా సమన్వయంతో కృషి చేయాలన్నారు. లబ్ధిదారులు అందరు ప్రభుత్వం అందిస్తున్న ఈ అదనపు ఆర్థిక లబ్ది సదవకాశాన్ని వినియోగించుకొని తమ సొంత ఇంటి కల సాకారం చేసుకోవాలని కలెక్టర్ కె.వెట్రిసెల్వి విజ్ఞప్తి చేశారు.

# రీసర్వేని పరిశీలించిన ఆర్డీవో



**నర్సాపురంరూరల్,మేజర్న్యూస్:** మండలంలోని మల్లవరం గ్రామంలో జరుగుతున్న రిసర్వేను ఆర్డిఓ దాసిరాజు క్షేత్రస్థాయి పరిశీలనచేశారు. మంగళవారం రిసర్వే తీరును పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# రవాణా శాఖ మంత్రిని కలిసిన ఆర్టీసీ జోనల్ చైర్మన్లు



**అమరావతి/ఏలూరు,మేజర్న్యూస్ :** అమరావతి లోని సచివాలయంలో మంగళవారం రాష్ట్ర రవాణా, యువజన, క్రీడా శాఖల మాత్యులు, మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డిని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసిన ఏపీఎస్ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్, ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జీ రెడ్డి అప్పల నాయుడు, ఆర్టీసీ నెల్లూరు జోనల్ చైర్మన్ సురేష్ రెడ్డి, ఆర్టీసీ కడప జోనల్ చైర్మన్ పోలా నాగరాజు.

# కాళీపట్నం ఫౌండేషన్ సహకారంతో పాఠశాలకు సోలార్ సిస్టం

**– దాత ఎస్ వి సుబ్బారావుకు కృతజ్ఞతలు తెలిపిన ఉపాధ్యాయులు, విద్యార్థులు**



**జీలుగుమిల్లి,మేజర్ న్యూస్ :** మండలంలోని వంకవారిగూడెం వాల్మీకి విజ్ఞాన కేంద్రం పాఠశాలకు కాళీ పట్టణపు ఫౌండేషన్ సహకారంతో సోలార్ సిస్టమును అందజేశారు. గిరిజనులలో విద్యా చైతన్యంతో పాటు నైతిక విలువలను,దేశభక్తిని బోధిస్తూ స్వచ్ఛందంగా భారతీ సేవా సమితి నిర్వహిస్తున్న వాల్మీకి విజ్ఞాన కేంద్రం పాఠశాల కృషి ప్రశంసనీయమైనదని కాళీపట్నపు ఫౌండేషన్ నిర్వాహకులు ఎస్ వి సుబ్బారావు అన్నారు. మంగళవారం సుమారు రూ.6 లక్షలు ఖరీదు చేసే సోలార్ సిస్టం ఏర్పాటు చేసి పాఠశాలకు అందజేసారు. ఈ సందర్భంగా దాత ఎస్వి సుబ్బారావు సోలార్ సిస్టమును ప్రారంభించారు. సౌర శక్తి వలన విద్యుత్ ఆదా చేయడమే కాకుండా కరెంటు ఖర్చు పాఠశాలకు తగ్గుతుందని అన్నారు. పర్యావరణానికి అనుకూలంగా సూర్యకాంతిని సోలార్ శక్తి ద్వారా విద్యుత్ గా సద్వినియోగం చేసుకోవచ్చని సోలార్ సిస్టం కాంట్రాక్టర్ సతీష్ అన్నారు. గిరిజన విద్యార్థులు విద్యను అభ్యసించే పాఠశాలకు చాలా సిస్టమును అందించిన దాత సుబ్బారావుకు పాఠశాల ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వాల్మీకి విజ్ఞాన్ కేంద్రం పాఠశాల పరిపాలన అధికారి తనికెళ్ల సత్య రవికుమార్, భారతీయ సేవా సమితి సభ్యులు గారపాటి రాంబాబు, కొండపల్లి దుర్గాప్రసాద్,పాఠశాల ప్రధానాచార్యులు ఎంవీఎస్ సుబ్రహ్మణ్యం, వేదల జనార్ధన్ రావు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# రీ సర్వే పారదర్శకంగా జరగాలి

**– సిపిఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య**



**ఏలూరు,మేజర్ న్యూస్ :** పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో భాగంగా 41.15 కాంటూరు లెవెల్ లో ముంపు బారిన పడుతున్న గ్రామాల రీ సర్వే పారదర్శకంగా చేపట్టాలని సిపిఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య మంగళవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సర్వే ప్రక్రియకు గ్రామాలలో ముందస్తు సమాచారం తెలపాలన్నారు. అయితే ఇప్పటికే నిర్వాసి తులకు కొంతమందికి పరిహారం ప్రభుత్వం చెల్లించడం పట్ల సిపిఐ హర్షం వ్యక్తం చేస్తుంది అన్నారు.అయితే ఉపాధి పనులు లేక కొంతమంది నిర్వాసితులు ఉపాధిని నిమిత్తం వలసలు వెళ్లారని,అనంతరం తిరిగి వారి గ్రామాలకు చేరుకుంటారని వీరిని స్థానికంగా ఉన్నట్లుగా గుర్తించి పరిహారం అందజేయాలని డిమాండ్ చేశారు. 18 ఏళ్ళు నిండిన యువత విద్యాభ్యాసం నిమిత్తం పట్టణ ప్రాంతాలకు వెళుతుంటారని, కానీ ప్రభుత్వం స్థానికేతరులుగా గుర్తించి పరిహారం అందజేయకపోవడం సరైన చర్య కాదన్నారు.18 సంవత్సరాలు నిండిన యువతకు కటాఫ్ తేదీని సవరించి నిర్వాసితులను తరలించే తేదీని కటాఫ్ తేదీగా నిర్ణయించి పరిహారం చెల్లించాలన్నారు. మండలాన్ని ఒక యూనిట్ గా తీసుకొని నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించాలని,ఏ ఒక్క నిర్వాసితునికి అన్యాయం జరగకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు. లేనిపక్షంలో సిపిఐ పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల పక్షాన పోరాడుతుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# ఫ్యాక్టరీలో మృతి చెందిన కార్మికుని కుటుంబానికి న్యాయం చేయాలి

**– సిపిఎం జిల్లా కార్యదర్శి ఎ.రవి డిమాండ్**

**ఏలూరు,మేజర్ న్యూస్:** ప్రసాద్ సీడ్స్ మొక్కజొన్న ఫ్యాక్టరీలో పని చేస్నున్న యువకుడు ప్రమాదానికి గురై అక్కడికక్కడే చనిపోయాడని, అతని కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకొని న్యాయం చేయాలని అధికారులు ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించి ఫ్యాక్టరీలలో జరుగుతున్న ప్రమాదాలను నివారించాలని, ప్రమాదాల నివారకు చర్యలు తీసుకొని యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని సిపిఎం ఏలూరు జిల్లా కార్యదర్శి ఎ.రవి మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.

ఏలూరు జిల్లా, పెదవేగి మండలం రామచంద్రపురం గ్రామంలో నివాసం ఉంటున్న 30 సంవత్సరాల యువకుడు ప్రసాద్ సీడ్స్ మొక్కజొన్న ఫ్యాక్టరీలో పని చేస్తున్నడని,సోమవారం యధావిధిగా పని చేయడానికి వెళ్ళిన అతను మీషన్ లో పడి అక్కడికక్కడే ముక్కలు ముక్కలై చనిపోయాడని తెలిపారు.ఈ ఘటన తనని తీవ్ర ఆవేదనకు గురిచేసిందన్నారు. మృతి చెందిన యువకుడి కుటుంబాన్ని ఫ్యాక్టరీ యజమాన్యం ఆర్థికంగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కార్మిక శాఖ అధికారులు ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించాలని, ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోని ఫ్యాక్టరీ యజమానులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# వైసిపి ముఠా జగన్ రెడ్డి ఇంటి ముందు ధర్నా చేయాలి




**ఏలూరు,మేజర్ న్యూస్ :** జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏలూరు జిల్లా టిఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన పాత్రికేయల సమావేశంలో టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు పెనుబోయిన మహేష్ యాదవ్ మాట్లాడుతూ దమ్ముంటే వైసిపి బ్యాచ్ పోరుబాట తాడేపల్లి ప్యాలస్ ముందు పోరుబాట చేయాలి.జగన్ అండ్ కో బ్యాచ్ గతంలో పోరుబాట పేరుతో ఘోరంగా విఫలమయ్యారు .మళ్లీ ఇప్పుడు యువత పోరుతో మరోసారి సిగ్గులేకుండా వచ్చారు. విద్యాదీవెన, వసతి దీవెన బకాయిలు చెల్లించకుండా విద్యార్థులను మోసం చేసింది నువ్వు కాదా జగన్.నీ తండ్రి వైఎస్సార్ తీసుకొచ్చిన ఫీజు రీఎంబర్సుమెంటు పథకాన్ని రద్దు చేసింది నువ్వు కాదా విద్యార్థుల స్కాలర్ షిప్ ను రద్దు చేసి విద్యాదీవెన, వసతి దీవెన పేరుతో విద్యార్థులను మోసం చేసింది నువ్వు కాదా అని అడుగుతున్నాం. విద్యార్థుల జీవితాలతో ఆడుకున్న సైకో ఇప్పుడు విద్యార్థులకు న్యాయం చేయమని పిలుపునివ్వడం హాస్యాస్పదం పాత ఫీజు రీయింబర్స్ విధానం ద్వారా రూ.780కోట్లు పైన బకాయిలను విడుదల చేసిన ఘనత విద్యాశాఖ మంత్రి లోకేష్ కి దక్కుతుంది జగన్ వల్ల 2లక్షల మంది విద్యార్థులు నరకయాతనపడ్డారు హాల్ టికెట్లు, సర్టిఫికెట్లు ఇవ్వకపోవడంతో విద్యార్థులు పెట్టిన ఆర్తనాదాలు నీకు, నీ ముఠాకు వినిపించలేదా అని ప్రశ్నించారు. ఐదేళ్లలో అందరి గొంతులు కోసిన నీకు ప్రజలు తగిన బుద్ధి చెప్పినా మార్పురాలేదు విద్యార్థుల పరీక్షల సమయంలో పోరుబాటల పేరుతో విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడతావా అని మహేష్ యాదవ్ ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ నాయకులు మారం సూర్య,పి ఎస్ కే నాయుడు, పిలరిసెట్టి వింధ్య,వి.లావణ్య, మోర్ రాకేష్,వేరంకి ప్రసాద్,చందు తదితరులు పాల్గొన్నారు.

# జోసెఫ్ దంత కళాశాల కళాకారుడు రంగారావుకు అభినందనలు





**పెదవేగి,మేజర్ న్యూస్:** సెయింట్ జోసెఫ్ దంత కళాశాలలో పనిచేస్తున్న తేర రంగారావుని కళాశాల కరస్పాండెంట్ ,సెక్రటరీ రెవ ఫాదర్ జి మోజస్ ,ఏలూరు పీఠం వికార్ జనరల్ ఫాదర్ బాల అభినందించారు. రంగారావు విశాఖపట్నం ద్వారకాన గరంలోని పబ్లిక్ లైబ్రరీ యందు దుర్యోధన మయసభ ఏకపాత్ర అభినయం పాత్రను నటించడం వల్ల మమత ఈవెంట్స్ వారు కారే మమత వారి ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ పాత్రను పోషించిన రంగారావుని కళాశాల కరస్పాండెంట్ , సెక్రెటరీ కళాశాల యాజమాన్యంతో పాటు సినీ ప్రముఖులు సత్య రెడ్డి ప్రముఖ నటులు రంగారావుని సన్మానించారు. కళాశాల సిబ్బంది అభినందించారు

# వైసిపి రాష్ట్ర మహిళా విభాగం జనరల్ సెక్రటరీగా జయ సరిత



**పాలకొల్లు,మేజర్న్యూస్:** వైఎస్ఆర్సీపీ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర మహిళా విభాగం జనరల్ సెక్రటరీగా కర్ర జయసరితను నియమించి నట్లు ఆమె తెలిపారు,

ఈ సందర్భంగా మాజీ. ముఖ్య మంత్రి వైఎస్. జగన్ మోహన్ రెడ్డికి, జిల్లా అధ్యక్షులు ముదునూరి ప్రసాదరాజుకి, ఉభయ గోదావరి జిల్లాల కోఆర్డినేటర్ బొత్స సత్యనారాయణలకు, పాలకొల్లు నియోజక వర్గ ఇంఛార్జి గుడాల శ్రీహరి గోపాల రావులకు కృతజ్ఞతలు తెలియ చేశారు,

# 14 గ్రామాలలో 41.15 కాంటూరు సభలు

**వేలేరుపాడు, మేజర్ న్యూస్ :** పోలవరం ప్రాజెక్టు 41.15 కాంటూరు లెవల్లోని 14 గ్రామాలలో గ్రామసభలు నిర్వహించనున్నట్లు తహసీల్దార్ డివి సత్యనారాయణ మంగళవారం తెలిపారు.ఇటీవల మండలంలోని 14 గ్రామాల్ని 41.15 కాంటూరులో చేర్చారు. స్టక్చర్ వాల్యూ అవార్డు ఎంక్వైరీ కోసం ముంపు నిర్వాసితులు గ్రామసభల్లో పాల్గొనాలని కోరారు.వివరాలు ఇలా ఉన్నాయి.

ఈ నెల 13న కొత్తూరు,తుర్పుమెట్ట, బొల్లపల్లి,యడవల్లి, ఎర్రమెట్ట,చిట్టెం రెడ్డి పాలెం, ఎర్ర మెట్ట 15 వ తేదీన సిద్ధారం,టేకూరు,చింతల పాడు,17వ తేదీన కాచారం,18న పేరంట పల్లి, టేకుపల్లి, కాలిసునూరు గ్రామాలలో అవార్డు ఎంక్వైరీ చేపట్టనున్నట్లు తెలియజేసారు.ఈ గ్రామసభలకు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వి.శ్రీనివాసులు రెడ్డి పాల్గొంటారని పేర్కొన్నారు.

# 23న నిర్వహించే ఉల్లాస్ పరీక్షలకు పటిష్ట ఏర్పాట్లు

**- జిల్లాలో 7,321 మంది అభ్యాసకులు పరీక్షలు వ్రాసేందుకు 732 పరీక్షా కేంద్రాలు**

**- జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి**





**ఏలూరు,మేజర్ న్యూస్:** జిల్లాలో ఉల్లాస్ కార్యక్రమం కింద నమోదైన నిరక్షరాస్యులైన వయోజనులకు ఈనెల 23వ తేదీన నిర్వహించే పరీక్షలకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఉల్లాస్ పరీక్షల నిర్వహణ ఏర్పాట్లపై వయోజన విద్యా, విద్యాశాఖ, తదితర అధికారులతో కలెక్టర్ సమీక్షించారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో ఉల్లాస్ కార్యక్రమం కింద అక్షరాస్యత శిక్షణ పూర్తిచేసిన 7,321 మంది ఈ పరీక్షలు వ్రాయనున్నారని అందుకోసం 732 పాఠశాలలు గుర్తించి పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఓపెన్ స్కూల్ వారు ఈనెల 23వ తేదీ ఆదివారం అంగన్వాడీ సెంటర్‌లో గానీ, స్థానిక పాఠశాలల్లో గానీ ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాల్లో పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు.

ఈ పరీక్ష ఉదయం 10గంటల నుండి సాయంత్రం 5గంటలవరకు జరుగు తుందని ఈ మధ్యలో ఏ3 గంటలైన అభ్యర్ధులు పరీక్షలు వ్రాయవచ్చున్నారు. మండల పరిధిలో మండల విద్యా శాఖాధికారి -2,సెర్ఫ్‌ఎపిఎం, ఐసిడిఎస్ సూపర్వైజర్లు, ఈ పరీక్షలను సమర్ధవంతముగా నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో డిఆర్డిఏ పిడి ఆర్. విజయరాజు, ఐసిడిఎస్ పిడి పి.శారద, డిఇఓ వెంకటలక్ష్మమ్మ, వయోజన విద్యా శాఖ డిడి ప్రభాకరరావు,ఉల్లాస్ నోడల్ అధికారి, ఆర్.విజయ కుమార్ పాల్గొన్నారు.

# మొక్కజొన్న ఫ్యాక్టరీలో మృతి చెందిన కార్మికుని కుటుంబానికి రూ 50 లక్షలు

**- సిపిఐ నేతలు మన్నవ కృష్ణ చైతన్య ,బండి వెంకటేశ్వరరావు డిమాండ్**



**ఏలూరు,మేజర్ న్యూస్:** ప్రసాద్ సీడ్స్ మొక్కజొన్న ఫ్యాక్టరీలో పని చేస్తూ ప్రమాదానికి గురై మృతి చెందిన కార్మికుని కుటుంబానికి రూ.50 లక్షలు ఎక్స్గ్రేషియా చెల్లించాలని సిపిఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య,బి.కె యం.యు.జిల్లా అధ్యక్షులు బండి వెంకటేశ్వరరావు మంగళవారం డిమాండ్ చేశారు. పెదవేగి మండలం రామచంద్రపురం గ్రామానికి చెందిన ఎస్. రవీంద్ర (35)అనే యువకుడు ప్రసాద్ సీడ్స్ మొక్కజొన్న ఫ్యాక్టరీలో పని చేస్తున్నాడని,సోమవారం ప్రమాదవశాత్తు మిషన్‌లో పడి మృతి చెందాడని తెలిపారు. మృతి చెందిన యువకుని కుటుంబాన్ని ఫ్యాక్టరీ యజమాన్యం రూ.50 లక్షలు ఎక్స్గ్రేషియా చెల్లించి ఆర్థికంగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

ఫ్యాక్టరీలలోఅధికారుల పర్యవేక్షణ కొరవడిన కారణంగానే ఇటువంటి ఘట నలు చోటు చేసుకుంటున్నాయని విమర్శించారు. కార్మిక శాఖ, ఫ్యాక్టరీల తనిఖీ అధికా రులు తూతూ మంత్రంగా తనిఖీలు చేయడంతో కూలీలకు, కార్మికులకు సరైన భద్రత లేకుండా పోయిందని ఆరోపించారు. యాజమాన్యాలు కూడా కూలీలకు, కార్మికులకు భద్రత కల్పించాలన్నారు. మృతుని కుటుంబానికి తక్షణం నష్ట పరిహారం చెల్లించాలని లేనిపక్షంలో మృతుని కుటుంబం తరపున పోరాటం చేస్తామని హెచ్చరించారు.

# మరణించిన టీబీ హెల్త్ విజిటర్ భార్యకు రూ.2 లక్షల ఆర్థిక సహాయం



**ఏలూరు,మేజర్ న్యూస్:** జిల్లా క్షయ వ్యాధి నివారణ భాగంలో పనిచేస్తున్న బండి రత్నకుమార్ టీబీ హెల్త్ విజిటర్ గా విధులు నిర్వహిస్తూ 2023 ఆగస్టు 9వ తేదీన మరణించగా నేషనల్ హెల్త్ మిషన్ ద్వారా విధులు నిర్వహిస్తూ మరణించిన వారి కుటుంబమునకు ఇచ్చే ఆర్థిక సహాయం (ఎక్సగ్రేషియా) 2లక్షల రూపాయలను మంగళవారం బండి రతన్ కుమార్ భార్య బండి మేరీ క్రిస్టియానాకి డి.ఎం.హెచ్.ఓ డా.ఆర్.మాలిని అందజేశారు. కార్యక్రమంలో జిల్లా క్షయ వ్యాధి నివారణ అధికారి డా.ఎం.నాగేశ్వరావు మలేరియా అధికారి పి.ఎస్.ప్రసాద్, ఎన్.హెచ్.ఎం డిస్ట్రిక్ట్ అకౌంట్ ఆఫీసర్ డి.పవన్ కుమార్,సీసీ బి.బసవరాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూ కబ్జా చేసి చర్చి కడుతున్న పాస్టర్

**- లక్ష్మీపురం కాలనీ ప్రజల ఆందోళన**



**ద్వారకాతిరుమల,మేజర్ న్యూస్:** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అన్యమత ప్రచారాలపై ఎన్ని నిబంధనలు విధిస్తున్న అధికారులు పట్టీ పట్టనట్టు వ్యవహరిస్తున్నారు. మండలంలోని తిమ్మాపురం గ్రామపంచాయతీ శివారులో లక్ష్మీపురం గ్రామంలో ప్రధాన రహదారి ప్రక్కన చిన్న వెంకన్న ఆలయానికి ఉప ఆలయమైన శ్రీ సంతాన వేణుగోపాల స్వామివారి ఆలయ సమీపంలో కూతవేటి దూరములోనే ప్రధాన రహదారి ప్రక్కన ఆర్ అండ్ బి స్థలములో చిన్న చర్చి నిర్మించి భారీ సౌండ్ సిస్టంతో క్రైస్తవ ప్రార్ధనలతో చుట్టుపక్కల ప్రజలను,వృద్ధులను,రోగులను, పలు విధములుగా ఇబ్బంది పెడుతున్నారని పలువురు వాపోతున్నారు. చిన్న వెంకన్న ఆలయానికి ఎంతో భక్తి భావంతో సుధీర ప్రాంతాల నుండి కాలినడకన నడిచి వచ్చే భక్తులకు అన్యమత ప్రచార పత్రాలను పంచుతున్నారని, గతంలో ఈ విషయంపై హిందూ ధార్మిక సంఘాలు, స్థానికులు,జిల్లా కలెక్టర్‌కి,ప్రభుత్వ అధికారులకు ఫిర్యాదు చేసి ఆందోళన చేయగా ఆ చర్చిను వేరేచోట నిర్మించుకొని ఉన్నారు. మరలా ఆర్ అండ్ బి స్థలములో చర్చి నిర్మాణానికి పనులు ప్రారంభించారని లక్ష్మీపురం కాలనీవాసులు ఆందోళన చెందుతున్నారు. అలాగే చర్చి స్థలంకు సంబంధించి ఎటువంటి అగ్రిమెంట్ పట్టాలు కానీ గ్రామపంచాయతీ అంగీకార పత్రాలు ఇవ్వలేదని కాలనీ ప్రజలు తెలుపుతున్నారు. కానీ కరెంటు ఇచ్చారు. పంచాయతీ వాటర్ పైపులైను ఇచ్చారని ఈ వ్యవహారంపై తగ్గు చర్యలు తీసుకోవాలని అధికారులను లక్ష్మీపురం కాలనీ ప్రజలు కోరుతున్నారు.

# ఎన్‌జిఓలు సేవా కార్యక్రమాలు విస్తృతం చేయాలి



**ఏలూరు,మేజర్ న్యూస్:** రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశాల ప్రకారం ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శిశ కె.రత్న ప్రసాద్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ భవనము నందు స్థానిక ఎన్జీవో సంఘాలతో సమావేశం ఏర్పాటు చేసారు ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్న ప్రసాద్ మాట్లాడుతూ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అందించే సేవలపై ప్రజలను చైతన్యపరచాలని, అలాగే ప్రజలకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థకు వారధిగా పని చేయాలని సూచించారు. ఆయా సంస్దలు అందిస్తున్న సేవల విషయాలలో అవసరమైన న్యాయ సహాయాన్ని అందించడానికి జిల్లా న్యాయ సేవాధికార సహకరిస్తుందని, ఎన్జీవోలు తమ పనితీరును మెరుగుపంచుకోవడానికి వివిధ సంఘాలతో తరచుగా సమావేశమై సేవలను ముందుకు తీసుకువెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ ఎన్జీవో సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# నేడు జరిగే వైసిపి యువత పోరు పోస్టర్ ఆవిష్కరణ

**- ఎంపీపీ రామిశెట్టి,ముంద్రు చార్లెస్‌ను అభినందించిన జిల్లా అధ్యక్షులు డిఎన్ఆర్**





**కైకలూరు,మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం ఫీజు రియంబర్స్ బకాయిలు, నిరుద్యోగ భృతి విడుదల చేయకుండా పేదల పై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందని, వైసీపీ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు దూలం నాగేశ్వరరావు కైకలూరు లోని ఏలూరు రోడ్డులో గల పార్టీ కార్యాలయంలో 12వ తేదీన విద్యార్థులు, యువత సమస్యలపై జరిగే యువత పోరు కార్యక్రమం పై పత్రిక సమావేశం నిర్వహించి అనంతరం 'యువత పోరు' పోస్టర్ను ఆవిష్కరించారు. బుధవారం జరిగే "యువత పోరు" కార్యక్రమంలో విద్యార్థులు,వారి తల్లిదండ్రులు,వైయస్ఆర్సీపీ కుటుంబ సభ్యులు పాల్గొని, కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా పిలుపునిచ్చారు. డిఎన్ఆర్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పేద పిల్లలు ఉన్నత విద్యను కుటిల రాజకీయాలు చేస్తూ పిల్లల భవిష్యత్తును నాశనం చేసేలా వ్యవహరిస్తుందన్నారు. అనంతరం వైయస్సార్ సిపి రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యదర్శిగా నియమితులైన ముదినేపల్లి మండలం ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ,అలాగే కైకలూరు నియోజకవర్గ యువజన విభాగ అధ్యక్షునిగా నియమితులైన ముంద్రు చార్లెస్ వైసిపి పార్టీ కార్యాలయం లో జిల్లా అధ్యక్షులు దూలం నాగేశ్వరరావు ని మర్యాదపూర్వకంగా కలిసి మాకు ఈ పదవి రావడానికి ఎంతో కృషి చేసిన డిఎన్ఆర్‌కి కృతజ్ఞతలు తెలియజేస్తూ దుస్సాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు చేబోయిన వీర్రాజు ,కలిదిండి మండలం ఎంపీపీ చందన ఉమామహేశ్వరరావు, మొట్రూ యేసుబాబు, జయ మంగళ కాసులు గ్రీవెన్స్ సెల్ అధ్యక్షులు గండికోట ఏసుబాబు, పాము రవికుమార్, ఉచ్చుల చిన్న రాజు, పంజా రామారావు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పాఠశాల విద్యా డైరెక్టర్ దృష్టికి ఉపాధ్యాయుల సమస్యలు



**మంగళగిరి/ఏలూరు,మేజర్‌న్యూస్:** ఉపాధ్యాయ సమస్యలపై మంగళవారం మంగళగిరిలోని విద్యా భవన్‌లో పాఠశాల విద్య డైరెక్టర్ పార్వతిని ఆంధ్రప్రదేశ్ స్కూల్ టీచర్స్ అసోసియేషన్ (ఎపిఎస్‌టిఎ)రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కాడిశెట్టి శ్రీనివాసులు, తమ్మినేని చందర్రావు, వర్కింగ్ ప్రెసిడెంట్ నక్క వెంకటేశ్వరరావు, అసోసియేట్ ప్రెసిడెంట్ జి.జే.ఏ. స్టీవెన్, ఏలూరు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కాటి వెంకటరమణ, తోట ప్రసాద్ క్రింది సమస్యలపై ప్రాతినిధ్యం చేశారు. ఉన్నత పాఠశాలలుగా గుర్తించిన ప్రతి పాఠశాలకు హెచ్ ఎం,పీడీ పోస్టులు కేటాయించాలి.సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులకు మాన్యువల్ కౌన్సిలింగ్ నిర్వహించాలి. ప్రతిభ ఆధారిత పాయింట్లు రద్దు చేయాలి. నెలవారీ పదోన్నతుల భర్తీ అంశాన్ని ట్రాన్స్ఫర్ యాక్ట్ లో చేర్చాలి. సాంఘిక శాస్త్రం సిలబస్ తగ్గించాలి. స్టూడెంట్ కిట్లు తో పాటు మ్యాప్ పాయింటింగ్ పుస్తకం ఇవ్వాలి.ఎస్ సీ ఆర్ టీ వారు తయారుచేసిన స్టడీ మెటీరియల్ ను పాఠశాలలు తెరిసిన వెంటనే విద్యార్థులకు అందజేయాలి. కోర్టు కేసులు వెంటనే పరిష్కరించి అర్హత గల స్కూల్ అసిస్టెంట్స్ కు జేఎల్,డైట్ లెక్చరర్ పదోన్నతులు కల్పించాలి. హైస్కూల్ ప్లస్ పాఠశాలలను అభివృద్ధి పరచి పీజీ టీలను యథాతథంగా కొనసాగించాలి. ఆదర్శ పాఠశాలల ఉపాధ్యాయులకు సర్వీసు రూల్స్ రూపొందించాలి. కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల ఉపాధ్యాయినులకు మినిమం టైం స్కేల్ అమలు చేయాలి. గవర్నమెంట్ ట్రైబల్ వెల్ఫేర్ స్కూల్ టీచర్స్ ను స్కూల్ ఎడ్యుకేషన్ ట్రాన్స్ఫర్ యాక్ట్‌లో చేర్చాలి.మైనర్ మీడియం పాఠశాలలు, స్కూల్ కాంప్లెక్స్‌లు యథాతథంగా కొనసాగించాలి. జిల్లా పరిషత్, మండల పరిషత్ ఉపాధ్యాయుల జీపీఎఫ్ ఖాతాలు అప్ డేట్ చేసి మెసేజ్ అలెర్ట్ వచ్చే విధంగా చర్యలు చేపట్టాలి. తల్లికి వందనం ప్రభుత్వ స్కూళ్లకు పరిమితం చేయాలి. బదిలీలకు ముందుగానే టీచర్ - స్టూడెంట్స్ నిష్పత్తిని నిర్ణయించాలి. ప్రిపరెన్సియల్ కేటగిరీలో 80 శాతం పైబడిన వారికి గతంలో మాదిరిగా ఐచ్ఛికం ప్రకారం పనిచేస్తున్న స్థానం లోనే ఉండే అవకాశం కల్పించండి.

# రాష్ట్ర వైసీపీ వాణిజ్య విభాగ కార్యదర్శిగా రామిశెట్టి సత్యనారాయణ



**ముదినేపల్లి , మేజర్ న్యూస్ :** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వాణిజ్య విభాగ కార్యదర్శిగా ముదినేపల్లి ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణను వైసిపి అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి నియమాక పత్రాన్ని అందజేశారు. ఈ మేరకు సత్యనారాయణను మాజీ ఎమ్మెల్యే,ఏలూరు జిల్లా పార్టీ ఇన్చార్జ్ దూలం నాగేశ్వరరావు,వైఎస్ఆర్సిపి రాష్ట్ర మహిళా విభాగ కార్యదర్శి ఘంటా సంధ్య, వైస్ ఎంపీపీలు చొప్పర్ల సునీత,రాచూరి రాధ,మండల పార్టీ అధ్యక్షులు బోయిన రామరాజు, జిల్లా అధికార ప్రతినిధి మోట్రు ఏసుబాబు , వైఎస్ఆర్సిపి ముదిరాజ్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కోమటి విష్ణువర్ధన్ ముదిరాజ్,మండల సర్పంచ్ల సంఘం అధ్యక్షులు శీలం రామకృష్ణ,పెయ్యేరు వైస్ సర్పంచ్ దివిసతీష్,పలువురు ఎంపీటీసీ లు,సర్పంచులు , నాయకులు అభినందించారు.

# బాలికను లైంగికంగా వేధించిన కేసులో ముద్దాయిలు అరెస్ట్




**కైకలూరు, మేజర్‌న్యూస్:** కైకలూరు టౌన్ పోలీస్ స్టేషన్‌లో నమోదు కాబడిన అత్యాచారం మరియు పోస్కో కేసులో ముద్దాయిలను అరెస్టు చేసిన డిఎస్పి డి శ్రావణ్ కుమార్ కైకలూరు ప్రభుత్వ ఆసుపత్రిలో ఏడవ తేదీ ఉదయం 6 గంటలకు బాత్రూమ్‌లో ఒక పసికందు మృతదేహం లభ్యమైంది. దీనిపై ఆసుపత్రి డ్యూటీ డాక్టర్ ఇచ్చిన సమాచారం మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరిపినప్పుడు, మృత శిశువు కైకలూరు మండలానికి చెందిన ఓ మైనర్ బాలికకు జన్మించినట్లు గుర్తించారు. సదరు బాలికను విచారించగా, రాచపట్నం గ్రామానికి చెందిన ఒక వ్యక్తి, మరియు ఏలూరు ప్రాంతానికి చెందిన మరొక వ్యక్తి తనను ఎన్నోసార్లు బలవంతంగా లైంగికంగా వేధించారని, దాని ఫలితంగా తాను గర్భం దాల్చినట్లు వెల్లడించింది. ఈ విషయాన్ని దర్యాప్తులో నిర్ధారించుకున్న పోలీసులు, బాలిక ఇచ్చిన స్టేట్‌మెంట్ ఆధారంగా కైకలూరు టౌన్ పోలీస్ స్టేషన్ ఎస్సై ఆర్. శ్రీను కేసు నమోదు చేశారు. పోస్కో యాక్ట్ 2012 కింద కేసు నమోదు చేశారు. దీనిలో భాగంగా, ముద్దాయిలను ఏలూరు డి.ఎస్.పి కైకలూరులో అరెస్ట్ చేసి అనంతరం వారిని రిమాండ్ నిమిత్తం కైకలూరు కోర్ట్ నందు హాజరుపరచనున్నారు. అరెస్టు అయిన ముద్దాయిల వివరాలు కొనాల గణేష్ రాచపట్నం గ్రామం, కైకలూరు మండలం,ప్రత్తిపాటి వీనిత్ డిమోజెస్ కొప్పాక గ్రామం, పెదవేగి మండలం, ఏలూరు జిల్లా అని డిఎస్పి వివరించారు.

# ఫీజు పోరును విజయవంతం చేయండి

– వైసీపీ ఎంబీసీ విభాగం రాష్ట్ర అధ్యక్షులు పెంద్ర వీరన్న



**నర్సాపురం,మేజర్ న్యూస్:** అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయాల వద్ద బుధవారం జరిగే యువత ఫీజు ఫోరును జయప్రదం చేయాలని వైసిపి ఎంబీసీ విభాగం రాష్ట్ర అధ్యక్షులు పెంద్ర వీరన్న పిలుపునిచ్చారు. ఈ మేరకు మండలంలోని సీతారాంపురంలో ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. కూటమి ప్రభుత్వం విద్యార్థులపై కక్ష సాధిస్తుందని,ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయకుండా పేద విద్యార్థులకు విద్యనుదూరం చేసేందుకు కుట్ర పన్నుతోందన్నారు.5 త్రైమాసికాలుగా ఫీజు రీయింబర్స్‌మెంట్, వసతి దీవెన కింద ఇవ్వాల్సిన 4,600 కోట్లు బకాయిలను తక్షణమే విడుదల చేయాలని కోరుతూ వైసిపి అధ్యక్షులు వైయ జగన్మోహన్ రెడ్డి పేద విద్యార్థుల పక్షాన పోరాటానికి పిలుపునిచ్చినట్లు వీరన్న తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున విద్యార్థులు పాల్గొని జయప్రదం చేయాలి అన్నారు.

# జనసేన ప్లీనరీకి 10వేల మందితో తరలి వెళ్దాం

– శాసనసభ్యులు చిర్రి బాలరాజు పిలుపు



**జీలుగుమిల్లి,మేజర్ న్యూస్ :** పిఠాపురంలో ఈనెల 14వ తేదీన జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో నిర్వహించే జనసేన ఆవిర్భావ దినోత్సవం ప్లీనరీ సమావేశానికి మండలం నుంచి జనసైనికులు, వీర మహిళలు, పవన్ కళ్యాణ్ అభిమానులు నియోజకవర్గ ప్రజలు సుమారు పదివేల మందితో తరలి వెళ్దాం అంటూ పోలవరం శాసనసభ్యులుచిర్రి బాలరాజు పిలుపునిచ్చారు. మంగళవారం బర్రింకలపాడులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ నుండి 25 బస్సులు, 300 కారులలో మోటార్ సైకిల్ పైన పిఠాపురం ప్లీనరీ సమావేశానికి బయలుదేరనున్నట్లు తెలిపారు. జనసేన పార్టీ ఆవిర్భవించి 11 సంవత్సరాలు పూర్తి చేసుకుని 12వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో జరిగే సమావేశాన్ని పండగల జరుపుకుందాం అంటూ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జీలుగుమిల్లి కుకునూరు మండల అధ్యక్షులు పసుపులేటి రాము, మునిశెట్టి గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# గర్భిణీలు పోషకాహారం తీసుకోవాలి



**పాలకొల్లు, మేజర్ న్యూస్:** గర్భిణీ స్త్రీలు ఆరోగ్యవంతమైన ప్రసవానికి మంచి పోషకాహారం తీసుకోవాలని వాకర్స్ క్లబ్, పాలకొల్లు అధ్యక్షుడు తటవర్తి సుధాకరరావు అన్నారు. ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమంలో గర్భిణీ స్త్రీలకు 10 వేల రూపాయలతో క్లబ్ తరపున పౌష్టికాహారం అందించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. లంకలకోడేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ అద్దాల ప్రతాప్ కుమార్ నేతృత్వంలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో పాలకొల్లు వాకర్స్ క్లబ్ కార్యదర్శి షేక్ పీర్ సాహెబ్, ఉపాధ్యక్షుడు మానెం బసవరాజు, కోశాధికారి పోతుల ఉమాశంకర్ రావు ,కమిటీ సభ్యులు 30 మంది గర్భిణీ స్త్రీలకు డ్రై ఫ్రూట్స్. కర్డ్ రైస్. ఫ్రూట్స్ అందించారు ఈ సందర్భంగా కార్యదర్శి షేక్ పీర్ సాహెబ్ మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు క్రమం తప్పకుండా పోషకాహారం తీసుకోవాలని,వాటితో పాటు డ్రై ఫ్రూట్స్ ,ఫ్రూట్స్ చిరుధాన్యాలుతో చేసిన పోషకాహారం తీసుకోవాలని తెలిపారు.డాక్టర్ ప్రతాప్ కుమార్ మాట్లాడుతూ వాకర్స్ క్లబ్ ద్వారా మంచి సేవలందిస్తున్న సభ్యులందరికీ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎం నవ్య జీవన్, ఆరోగ్య విస్తరణ అధికారి గుడాల హరిబాబు. పీహెచ్ఎన్ పి ఎలిజిబెత్. స్టాఫ్ నర్సులు ముత్యవల్లి. ప్రియాంక. ఫార్మసిస్ట్ పీవీ స్వామి. సూపర్వైజర్ జి ఉదయ్ చంద్ర. ఐసిడిఎస్ సూపర్వైజర్లు పి సత్యవేణి. ఎన్ మంగ. ల్యాబ్ టెక్నీషియన్లు సిహెచ్ సత్యప్రసాద్. కత్తి ముక్కల వరప్రసాద్. ఏ ఎన్ ఎంలు. ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జనసేన సభను జయప్రదం చేయండి

: మెగా అభిమానుల పిలుపు



**నరసాపురం,మేజర్ న్యూస్ :** ఈ నెల 14వ తేదీన పిఠాపురంలో జరుగు జనసేన పార్టీ 12వ ఆవిర్భావ సభను విజయవంతం చేయాలని మెగా అభిమానులు పిలుపునిచ్చారు. మంగళవారం నరసాపురంలో జరిగిన మెగా అభిమానులు సమావేశంలో అభిమానులు మాట్లాడుతూ డిప్యూటీ సీఎం హొదాలో పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ సభలో జనసైనికులతో పాటు రాష్ట్రవ్యాప్తంగా మెగా అభిమానులు అందరూ అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కోపల్లె శ్రీనివాస్,చెన్నం శెట్టి నాగు,అంజన సత్తిబాబు, గ్రంధి శ్రీనివాస్, పోలిశెట్టి సాంబ,బల్లసత్తిబాబు,దొరబాబు పాల్గొన్నారు.

# ఏజన్సీ భూ సమస్యల్లో పోలీసుల అనుచిత జోక్యం నివారించాలి

**- జిల్లా ఎస్.పి.కి సిపిఎం జిల్లా కమిటీ వినతి**



**ఏలూరు,మేజర్ న్యూస్ :** ఏజన్సీ భూ సమస్యల్లో పోలీసుల అనుచిత జోక్యం నివారించాలని కోరుతూ సిపిఎం జిల్లా కమిటీ జిల్లా ఎస్.పి.కి వినతిపత్రం అందించారు. ఏజన్సీలో భూ సమస్యల్లో పోలీసుల అనుచిత జోక్యం పెరుగుతుందని, గిరిజనులపై తప్పుడు కేసులు నమోదు చేస్తూ బెదిరిస్తున్నారని, గిరిజనుల పంటను నాశనం చేసిన భూస్వాములపై కేసులు నమోదు చేసి కఠినంగా చర్యలు తీసుకోవాలని కోరుతూ సిపిఎం ఏలూరు జిల్లా కమిటీ తరపున సిపిఎం ఏలూరు జిల్లా కార్యదర్శి ఎ.రవి,జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు డి.ఎన్.వి.డి.ప్రసాద్,కె.శ్రీనివాస్‌లతో కూడిన బృందం మంగళవారం జిల్లా ఎస్.పి. కె.పి.ఎస్.కిషోర్‌ని కలసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి ఎ.రవి పత్రికలకు ఒక ప్రకటన విడుదల చేస్తూ ఏజన్సీ ప్రాంతంలో ఉన్న 1/70 చట్టం భూములపై గిరిజనేతర భూస్వాములకు ఇచ్చిన ప్రొటెక్షన్ ఆర్డర్లను రద్దు చేయాలని, గిరిజనుల సాగులో ఉన్న ఎల్.టి.ఆర్ .భూములకు గిరిజనులకే పట్టాలు ఇవ్వాలని, ప్రభుత్వ భూములలో పేదలైన గిరిజనులకు ఇండ్ల స్థలాలు మంజూరు చేయాలని ఆయన కోరారు. బుట్టాయిగూడెం, జీలుగుమిల్లి తహశీల్దార్లు గిరిజనులకు వ్యతిరేకంగా గిరిజనేతరులకు అనుకూలంగా ప్రొటెక్షన్ ఉత్తర్వులు ఇచ్చారని తెలిపారు. దీనితో బుట్టాయిగూడెం, జీలుగుమిల్లి పోలీసువారు సదరు భూములలోనికి గిరిజనులు వస్తే బెయిల్ రాకుండా కేసులు పెడతామని బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. గిరిజనుల పంటను నాశనం చేసిన భూస్వాములపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఎస్.టి. కమీషన్ సభ్యులు నాయక్ ఆదేశించినట్లు బుట్టాయిగూడెం గ్రామంలో ఆర్.ఎస్. నెంబర్ 550/3,4లో గిరిజన పేదలు గుడిసెల విషయంలో పోలీసుల జోక్యం నివారించాలని కోరారు. జిల్లా ఎస్.పి. దీనిపై స్పందిస్తూ, మీరు తెలిపిన అంశాలను పరిశీలించి చట్ట ప్రకారం పరిష్కరిస్తామని ఎస్.పి.హామీ ఇచ్చారు. గిరిజన యువత స్వయం ఉపాధి అవకాశాలకు పోటీపడేలా వారిని చైతన్యపరచాలని సిపిఎం బృందానికి ఎస్.పి.సూచించారు.

# పిఠాపురం జనసేన సభకు బస్సులు ఏర్పాటు



**నూజివీడు ,మేజర్ న్యూస్ :** 14న తేదిన పిఠాపురంలో జరిగే జనసేన పార్టీ 12 వ ఆవిర్భావ సభకు జనసైనికుల ప్రయాణార్థం పార్లమెంట్ జనసేన పార్టీ సమన్వయకర్త రెడ్డి అప్పల నాయుడు సూచనల మేరకు నూజివీడు జనసేన పార్టీ సమన్వయకర్త బర్మా ఫణి ఆధ్వర్యంలో బస్సులు ఏర్పాటు చేయటం జరిగింది.

నూజివీడు పట్టణంలో రాజీవ్ సర్కిల్ దగ్గర ఉన్న నూజివీడు నియోజకవర్గ జనసేన పార్టీ కార్యాలయం వద్ద నుంచి ఉదయం 7గంటల నుంచి బయలుదేరి వెళ్ళాలని నిర్ణయం తీసుకోవటం జరిగింది. నూజివీడు నియోజకవర్గంలో నాలుగు మండలాల్లో ఉన్న జనసేన నాయకులు, జనసైనికులు ,పవన్ కళ్యాణ్ అభిమానులు, వీర మహిళలు ఈ నెల14వ తేదీ ఉదయం 6 గంటల కల్లా జనసేన పార్టీ ఆఫీసు వద్దకు వస్తే అక్కడ నుంచి కలిసి ఏర్పాటు చేసిన బస్సుల్లో పిఠాపురంలో జరిగే జనసేన పార్టీ 12వ ఆవిర్భావ సభకు ర్యాలీగా బయలుదేరతామని ఫణి తెలిపారు. మరిన్ని వివరాలకు సంప్రదించండి తోట వెంకట్రావు 9030858987,బొబ్బిలి శ్రీకాంత్ 9490644885,సూరిశెట్టి శివ 9849677691,ఏనుగుల చక్రి 9704188949,షేక్ ఇమ్రాన్ 8374022204.

# మాధవాయిపాలెం ఫెర్రీ కమిటీ సమావేశం

**నర్సాపురం రూరల్,మేజర్ న్యూస్ :** మండల ప్రజా పరిషత్ ఆధీనంలోగల మాధవాయిపాలెం ఫెర్రీ జాయింట్ కమిటీ సమావేశము మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలో జరిగింది.

ఈనెల 21వ తేది శుక్రవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయము నందు మాధవాయిపాలెం ఫెర్రీ 2025-26 సంవత్సరమునకు టోలు వసూలు చేసుకునే వేలం పాట నిర్వహించవలసినదిగా ఫెర్రీ జాయింట్ కమిటీ సభ్యులు తీర్మానించియున్నారు.

ఈ కార్యక్రమములో మండల పరిషత్ అధ్యక్షురాలు మైలాబత్తుల సోనీ, సఖినేటిపల్లి మండల పరిషత్ అధ్యకులు వీరా మల్లిఖార్జున రావు, నరసాపురం మండల పరిషత్ అభివృద్ధి అధికారి, జీ.వి.యస్. రామ కృష్ణంరాజు, సఖినేటిపల్లి మండల పరిషత్ అభివృద్ధి అధికారి, కె సూర్యనారాయణ, నరసాపురం డివిఎల్‌పిఓ ఐ.జ్యోతిర్మయి,అమలాపురం అమలాపురం పి. బోజీరాజు, నరసాపురం, సఖినేటిపల్లి జడ్పిటిసిలు బొక్కారాధాకృష్ణ,డి.అన్నపూర్ణతదితరులు పాల్గొన్నారు.

# అపరాల కొనుగోలు నిబంధనలు సవరించాలి

**- వట్లూరులో రైతులు నిరసన - గోనె సంచులివ్వాలి**



**పెదపాడు,మేజర్ న్యూస్ :** రైతుల పాలిట శాపంగా మారిన అపరాల కొనుగోలు నిబంధనలు సవరించి, రైతులకు గోనె సంచులు ఇచ్చి రైతులు వద్దనున్న పెసర, మినుము పంటలు వెంటనే కొనుగోలు చేయాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో పెదపాడు మండలం వట్లూరులో అపరాల రైతులు మంగళవారం నిరసన వ్యక్తం చేస్తూ ధర్నా చేపట్టారు. అపరాల కొనుగోలు కేంద్రాలు వెంటనే తెరవాలని, కల్లాల వద్ద నుండి అపరాలు కొనుగోలు చేయాలంటూ నినాదాలు చేశారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నాయకులు అపరాల కొనుగోలు సమస్యలను రైతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె. శ్రీనివాస్ మాట్లాడుతూ పెసర, మినుములు వంటి అపరాల పంటలకు పెట్టిన పెట్టుబడులు కూడా రావడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. వ్యాపారులు సిండికేట్ గా మారి ధరలు తగ్గించి వేస్తున్నారని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరలు పెసర క్వింటాల్ కు రూ.8682, మినుములకు రూ 7400 మద్దతు ధర ఉన్నా మద్దతు ధర రైతుకు రావడం లేదన్నారు. గత సంవత్సరం మద్దతు ధర కంటే అదనంగా అపరాలు పంటలు రైతుల నుండి కొనుగోలు చేశారని గుర్తు చేశారు. గోనె సంచులు ఇవ్వకుండా, కొనుగోలు ఏర్పాట్లు చేయకుండా రైతులు కొనుగోలు కేంద్రం వద్దకు పంటను ఎలా తీసుకు వస్తారని, ఎలా అమ్ముకుంటారని ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వం కొనుగోలు నిబంధనలు సడలించి రైతుల కల్లాల నుండే పెసర, మినుములు కొనుగోలు చేసి అపరాల రైతులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తుమ్మల ధన కోటేశ్వరరావు, కొమ్మల జవహర్ లాల్ నెహ్రూ, వేగుంట యజ్ఞభూషణరావు, రేగుంట జగదీష్,కొమ్మినేని అచ్యుతరావు, పర్వతనేని నాగేంద్ర, కొమ్మన రామబ్రహ్మం,షేక్ బాషా,పసుపులేటి శ్రీను, సవలం శ్రీనివాసరావు, పిడిపే కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ కలప పట్టివేత



**కొయ్యలగూడెం,మేజర్ న్యూస్ :** కొయ్యలగూడెం మండలం కన్నాపురం రేంజ్ పరిధిలో ఫారెస్ట్ అధికారులు వాహన తనిఖీలు నిర్వహించారు. పేరుపాలెం నుంచి కొయ్యలగూడెం మండలానికి 3లారీలలో మారుజాతి కలపను అక్రమంగా తరలిస్తుండగా పట్టుకున్న ఫారెస్ట్ సెక్షన్ అధికారి దినేష్,సిబ్బంది. కలప విలువ లక్ష రూపాయల వరకు ఉండొచ్చని ప్రాథమిక అంచనా. మూడు లారీలను స్వాధీన పరుచుకొని రేంజ్ కార్యాలయానికి తరలించిన ఫారెస్ట్ అధికారులు.

# మానవత్వం చాటుకున్న రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి



**ముసునూరు ,మేజర్ న్యూస్ :** మెరుగైన వైద్యం కోసం మాట ఇచ్చిన 4 గంటల్లోనే ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి నూర్ భాష అయేషారజిల్లా కుటుంబసభ్యులకు రూ. 2.50 లక్షల ఎల్ ఓ సి అందజేత రాష్ట్ర మంత్రి పార్థసారథి కు కృతజ్ఞతలు తెలుపుకున్న ముసునూరు మండలం గొల్లపూడి గ్రామానికి చెందిన నూర్ భాష అయేషారజిల్లా కుటుంబసభ్యులు.

# సూపర్ సిక్స్ పథకాల అమలే కూటమి ప్రభుత్వ లక్ష్యం





ఏలూరు,మేజర్ న్యూస్ : సూపర్ సిక్స్ పథకాల అమలే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని ఎమ్మెల్యే బడేటి చంటి పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి కూడా సమ ప్రాధాన్యతనిస్తున్నామని స్పష్టం చేశారు. నియోజకవర్గంలో ప్రజా సమస్యల పరిష్కార యజ్ఞం నిరంతరాయంగా కొనసాగుతోంది. ఇదేక్రమంలో తాజాగా మంగళవారం పలువురు ప్రజలు తమ సమస్యలను ఎమ్మెల్యే బడేటి చంటి దృష్టికి తీసుకొచ్చారు. తనను కలిసేందుకు వచ్చిన వారిని ఆప్యాయంగా పలకరించిన ఎమ్మెల్యే బడేటి చంటి, నేనున్నానంటూ వారికి భరోసా కల్పించారు. అండగా ఉంటానని వారికి ధైర్యం చెప్పారు. ఆయా సమస్యలకు సత్వర పరిష్కారమార్గాలు చూపాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యేబడేటి చంటి మాట్లాడుతూ పేదల అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందన్నారు. అందుకే సూపర్ సిక్స్ పథకాల అమలే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని ప్రజా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయనున్నామన్నారు. అదేవిధంగా ప్రజా సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు చేపడుతున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రక్రియలను మరింత బలోపేతం చేయడానికి ఆహ్వానం

– జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



**భీమవరం,మేజర్‌న్యూస్ :** చట్టపరమైన పద్ధతిలో ఎన్నికల ప్రక్రియలను మరింతబలోపేతం చేయడానికి పరస్పర చర్యకోసం పార్టీ అధ్యక్షులు,సీనియర్ నాయకులను ఎన్నికల సంఘం ఆహ్వానిస్తుందని జిల్లా ఎన్నికల అధికారి,జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు.ఓటరు నమోదు అధికారి, జిల్లా ఎన్నికల అధికారి లేదా ముఖ్య ఎన్నికల అధికారి స్థాయిలో ఏవైనా పరిష్కరించని సమస్యల కోసం ఏప్రిల్ 30 నాటికి అన్ని జాతీయ, రాష్ట్ర రాజకీయ పార్టీల నుండి భారత ఎన్నికల సంఘం సూచనలను ఆహ్వానించినట్లు పేర్కొన్నారు. మంగళవారం రాజకీయ పార్టీలకు జారీ చేసిన వ్యక్తిగత లేఖలో, కమిషన్ ఏర్పాటు చేసిన చట్టానికి అనుగుణంగా ఎన్నికల ప్రక్రియలను మరింత బలోపేతం చేయడానికి, పరస్పర అనుకూలమైన సమయంలో పార్టీ అధ్యక్షులు, పార్టీ సీనియర్ సభ్యులతో పరస్పర చర్చలను ఆశిస్తోందని తెలిపారు. కమిషన్ రాజకీయ పార్టీలకు రాసిన లేఖలో ప్రజాప్రాతినిధ్య చట్టం 1950 అండ్ 1951, ఓటర్ల నమోదు నియమాలు, 1960బీ ఎన్నికల నియమాల ప్రవర్తన, 1961బీ సుప్రీంకోర్టు ఆదేశాలు,భారత ఎన్నికల సంఘం ఎప్పటికప్పుడు జారీ చేసే సూచనలు, మాన్యువల్‌లు,హ్యాండ్‌బుక్‌లు (ECI వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నాయి) స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా ఎన్నికలను నిర్వహించడానికి వికేంద్రీకృత, బలమైన, పారదర్శక చట్టపరమైన పద్ధతిలో ఏర్పాటు చేశాయని పత్రికా ప్రకటన ద్వారా జిల్లా కలెక్టర్ తెలిపారు.

# ఆత్మహత్యా యత్నానికి పాల్పడిన మహిళను కాపాడిన రైల్వే పోలీసులు



**ఏలూరు,మేజర్ న్యూస్:** ఏలూరు రామనగర్ కాలనీ, వెంకటాపురం పంచాయతీకి చెందిన నాదెళ్ల జమున అను ఆమె తన భర్తతో మనస్పర్థలు వచ్చి చని పోదామనే ఉద్దేశ్యంతో రాగా పోలీసులు కాపాడారు.ఏలూరు రైల్వే స్టేషన్ లో గూడ్స్ షెడ్ రోడ్ వైపు వచ్చి గూడ్స్ రైలు బండి కింద పడి ఆత్మహత్య చేసుకొనుటకు ప్రయత్నించింది.మహిళను ప్లాట్ఫారం మీద ఉన్న ప్రయాణికులు గుర్తించి, ఏలూరు రైల్వే ఎస్సై పిసైమన్‌కి సమాచారం ఇచ్చారు. ఎస్సై మహిళా కానిస్టేబుల్‌తో వెళ్లి సదరు మహిళను స్టేషన్ కు తీసుకుని వచ్చి, వివరములు అడిగి, ఆమె భర్త, కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు.వారిని పిలిపించి, వారి సమక్షంలో ఆమెకు కౌన్సిలింగ్ ఇచ్చి,ఎస్ఐ ఆమెను ఆమె కుటుంబ సభ్యులకు అప్పగించారు.

# స్వర్ణాంధ్ర విద్యార్థులకు అవార్డులు : అభినందించిన యాజమాన్యం



**నర్సాపురం రూరల్,మేజర్ న్యూస్:** మండలంలోని సీతారాంపురం లో గల స్వర్ణాంధ్ర ఇంజనీరింగ్ కళాశాల సిఎస్ఈ, మెకానికల్ విద్యార్థులు వివిధ పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరి అవార్డులను గెలుచుకున్నారు. ఇటీవల బెంగళూరులో ఐఈటి నిర్వహించిన యక్షతాన్ పోటీలలో వివేక్, ఎస్ భార్గవ్, ఎం సాయి సభ్యుల బృందం ట్రాన్సిట్ టెక్నీషియన్ ప్రథమ బహుమతి గెలుచుకున్నారు. ఆర్కాడిస్‌లో ఇంటర్నెట్షిప్ కూడా అందుకున్నారు. స్వర్ణాంధ్ర కళాశాల ఐఈటి ఆన్ క్యాంపస్ అత్యుత్తమ పురస్కారం పి వివేక్, జెన్ ఇన్నోవేషన్ 2025 అవార్డు బి క్రిస్టినాకు ఐఈటి ఆన్ క్యాంపస్ అవార్డులు లభించాయి.

మెకానికల్ తృతీయ సంవత్సరానికి చెందిన విద్యార్థులు స్పార్క్ రేషన్ టీం కెప్టెన్ వై రాంబాబు,పి చరణ్ శ్రీకాకుళం జిల్లా టెక్కలిలో ఆదిత్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ నిర్వహించిన పోటీలలో బెస్ట్ ఇన్నోవేషన్ అవార్డు గెలుచుకున్నారు. మూడు రాష్ట్రాలకు చెందిన విద్యార్థులు పాల్గొన్న ఈ పోటీలలో ప్రైజ్ మనీ రు 10 వేలు గెలుచుకున్నారు. అత్యుత్తమ ప్రతిభ కనబరిచి పోటీలలో బహుమతులు సాధించిన విద్యార్థులను మంగళవారం కళాశాలలో అభినందించారు. విద్యా సంస్థల చైర్మన్ కె.వి సత్యనారాయణ, ట్రెజరర్ కొండవీటి త్రినాథ్, డైరెక్టర్ అడ్డాల శ్రీహరి, ప్రిన్సిపల్ సురేష్ కుమార్, వైస్ ప్రిన్సిపల్ గోపీచంద్,ఆర్ లలిత నారాయణ, సిహెచ్ హరీష్ తదితరులు అభినందించిన వారిలో ఉన్నారు.

# క్షీరా రామంలో సౌందర్యలహరి పారాయణం



**పాలకొల్లు,మేజర్ న్యూస్:** పంచారామ క్షేత్రాలలో ఒకటైన శ్రీ క్షీరా రామలింగేశ్వర స్వామి దేవస్థానం నందు హైదరాబాదుకు చెందిన ఆన్లైన్‌లో సౌందర్యలహరి పారాయణం బోధనలు చేసే కొందూరి ఉమామహేశ్వరి, కర్రపాలెం కామేశ్వరి,జయంతి రామకృష్ణల బృందం సభ్యులు తమ శిష్య బృందం చే సౌందర్యలహరి పారాయణ కార్యక్రమాన్ని ఘనంగా దేవాలయము నందు నిర్వహించారు, నెలమూరు గ్రామానికి చెందిన గొట్టుముక్కల కృష్ణకుమారి స్వామివార్లకు అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేసి భక్తిశ్రద్ధలతో పారాయణం గావించారు, ఈ సందర్భంగా ఉమామహేశ్వరి మాట్లాడుతూ ప్రజల్లో భక్తి ప్రబోధించట మే ధ్యేయంగా దైవాన్ని నమ్మితే సర్వరోగాలు మటు మాయమై ఆయుష్షు పెరుగుతుందని మనిషి మనశ్శాంతితో బ్రతకడమే నేటి సమాజానికి అవసరమన్నారు, ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాలకు చెందిన భక్తులు పాల్గొన్నారు, ధర్మ పరిరక్షణ సమితి అధ్యక్షుడు గాదె వెంకన్న, సత్య సాయి సమితి కన్వీనర్ గుట్టుముక్కల సూర్యనారాయణ రాజు, కార్య నిర్వాహణాధికారి ముచ్చర్ల శ్రీనివాసరావు, ఆలయ సూపరింటెండెంట్ పసుపులేటి వాసు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి అందజేసిన విప్ నాయకర్



**నరసాపురం,మేజర్‌న్యూస్ :** నియోజకవర్గ జనసేన పార్టీ కార్యాలయంలో ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన పత్రాలను లబ్దిదారులకు అందజేశారు. నీటిపిప్ప గ్రామానికి చెందిన సుందర రామకృష్ణా కు రూ.1,75,895 రామన్నపాలెం లక్కు వారి తోట కు చెందిన లక్కు నాగలక్ష్మికి రూ.20వేల కొప్పర్రు గ్రామానికి చెందిన గొల్లమండల చరితకు రూ.30,786చెక్కులను అందించారు. ఈ నిధులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఈ కుటుంబాలకు ఎంతో ఉపయోగపడతాయని, లబ్ధిదారులను వారి కష్ట కాలంలో ప్రభుత్వం వారితో నిలబడి ఉందని నాయకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆకన చంద్రశేఖర్, కొల్లాటి గోపికృష్ణ, బందెల రవీంద్ర, గుబ్బల మారాజు,బందెలా ఎలేష,కటకంశెట్టి సంజీవ రావు, పోలిశెట్టి గణేశ్వర రావు,వద్దిఆదినారాయణ పాల్గొన్నారు.

# పొగాకు సాగులో ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించాలి



**బుట్టాయిగూడెం,మేజర్‌న్యూస్:** పొగాకుసాగులో ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించి కెఆర్‌బి వాడి భూసారాన్ని పెంపొందించుకొని అధిక దిగుబడిలో సాధించుకోవాలని ఎస్ జి ఓ సుధీర్, జంగారెడ్డిగూడెం 1 వేలం నిర్వహణ అధికారి బి. శ్రీహరి తెలియజేశారు. పొటాషియం రిలీజింగ్ బ్యాక్టీరియా వాడటం వల్ల భూమిలో ఉన్నపొటాషియంను కరిగించి మొక్కలకు అందిస్తుందని అన్నారు. పొటాషియంఎరువులు వాడకాన్ని తగ్గించి నేల యొక్క సారాన్నిపెంచుకోవాలని అన్నారు. ఐటిసి మార్కెటింగ్ మేనేజర్ ప్రశాంత్ జోషి మాట్లాడుతూ సేంద్రియ వ్యవసాయ పద్ధతులనుపాటిస్తూ ప్రకృతి వ్యవసాయం వైపు మొగ్గు చూపాలని తెలిపారు.ఎరువుల వాడకాన్ని తగ్గించాలని రైతులకు సూచించారు. కెఆర్‌బి ఎకరం పొలంలో వాడటం వలన 50 కేజీల పొటాషియం సల్ఫేట్ ను తగ్గించుకోవచ్చని పేర్కొన్నారు. ఎన్‌పిపి అధిక రేటు ఉండటం వలన ఖర్చులు తగ్గించే వీలుతుందని చెప్పరు. కెఆర్‌బివాడి ప్రకృతి వ్యవసాయం చేసిన గద్దే శ్రీధర్ రూ. 10,000 చెక్‌ని బోర్డు అధికారులు అందజేశారు.ఈకార్యక్రమంలో ఐటిసి మేనేజర్ ఆదర్శ,నాగేంద్ర, రైతునాయకులురెడ్డి బాబు ఉన్నారు.

# పేదలందరికీ ఇళ్ళు ఏర్పాటు దిశగా ప్రభుత్వ చర్యలు వేగవంతం




**భీమవరం,మేజర్‌న్యూస్ :** పేదలందరికీ ఇళ్ళు ఏర్పాటు దిశగా ప్రభుత్వం చర్యలను వేగవంతం చేసిందని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. దీనిలో భాగంగా అసంపూర్తి ఇళ్ల నిర్మాణాల పూర్తికిప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. పీఎంఏవై గ్రామీణ్, అర్బన్ లో ఇల్లు మంజూరై ఇంకనూ వివిధ దశలలో నిర్మాణంలో ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీలకు యూనిట్ విలువకు అదనంగా ఆర్థిక సహాయం అందించాలని ప్రభుత్వం సంకల్పించిందన్నారు. దీనికి సంబంధించిన ప్రభుత్వ ఉత్తర్వులను కూడా విడుదల చేయడం జరిగిందన్నారు. జిల్లాలో సుమారు 18,340 మంది బీసీ, ఎస్సీ, ఎస్టీల గృహాలు వివిధ దశలలో నిర్మాణాలు అసంపూర్తిగా ఉన్నాయన్నారు. బి.సి.లు 12,362, ఎస్సీలు 5,593, ఎస్టీలు 385 లబ్ధిదారులు ఉన్నట్లు గుర్తించడం జరిగిందన్నారు. వీటికి అదనంగా రూ.92.66 కోట్లు ఖర్చు చేయాల్సి ఉందన్నారు. గృహనిర్మాణం పూర్తికి యూనిట్ విలువ రూ.1.80 లక్షలకు అదనంగా ఎస్సీలు, బీసీలు అందరికీ రూ.50 వేలు, ఎస్టీలకు రూ.75 వేలు చొప్పున ఆర్థిక సహాయాన్ని రాష్ట్ర ప్రభుత్వం అదనంగా అందిస్తుందని తెలిపారు.

అయితే వీటి నిర్మాణాలను ఏప్రిల్ 2025 లోగా నిర్మాణాలు పూర్తి చేసుకోవాలన్నారు. నిర్మాణం పూర్తి చేసుకునే దశల వారీగా అదనపు మొత్తాన్ని లబ్ధిదారుల ఖాతాకు నేరుగా జమ చేస్తారన్నారు. గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఇళ్ళ నిర్మాణాలను వేగవంతం చేయాలన్నారు. లబ్ధిదారులు అందరు ప్రభుత్వం అందిస్తున్న ఈ అదనపు ఆర్థిక లబ్ది సదవకాశాన్ని వినియోగించుకొని తమ సొంత ఇంటి కల సాకారం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు.

# మౌలిక సదుపాయాలకు రూ.15.26 కోట్లు మంజూరు చేయండి

**– కేంద్ర విద్యుత్ శాఖ మంత్రి మనోహర్ లాల్‌కు ఎంపీ పుట్టా మహేష్ విజ్ఞప్తి**



**దిల్లీ /ఏలూరు,సూర్య బ్యూరో :** ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రి, నూజివీడు ట్రిపుల్ ఐటిలో మౌలిక వసతుల కల్పనకు రూ.15.26 కోట్లు సిఎస్ఆర్ నిధులు మంజూరు చేయాలని కేంద్ర విద్యుత్ శాఖ మంత్రి మనోహర్ లాల్ కు ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు దిల్లీలోని శ్రమశక్తి భవన్లో కేంద్రమంత్రి మనోహర్ లాల్‌ను ఎంపీ మహేష్ కుమార్ మంగళవారం కలిసి వినతి పత్రం అందజేశారు. చుట్టుపక్కల ఐదు జిల్లాల పరిధిలోని రోగులకు సేవలందిస్తున్న ఏలూరు ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ (జిజిహెచ్)కు అత్యవసర వైద్య పరికరాలు సమకూర్చడం కోసం పవర్ గ్రిడ్ నుంచి సిఎస్ఆర్ నిధులు రూ.3.09 కోట్లు మంజూరు చేయాలని ఎంపీ మహేష్ కుమార్ కోరారు. ఇటీవల ఆసుపత్రిని సందర్శించిన సందర్భంగా రోగులు పలు సమస్యలను తన దృష్టికి తీసుకువచ్చారని, రోగులకుమెరుగైన వైద్య సేవలు అందించడానికి వీలుగా కీలకమైన వైద్య పరికరాలను కొనుగోలు చేయాల్సి ఉందని ఎంపీ మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. అలాగే నూజివీడు ట్రిపుల్ ఐటీలో అకడమిక్ లాబొరేటరీలను సమకూర్చడానికి ఎన్టిపిసి నుంచి సిఎస్ఆర్ నిధులు రూ.12.17 కోట్లు మంజూరు చేయాలని ఎంపీ కేంద్ర మంత్రికి విన్నవించారు. కొత్తపరికరాలను సమకూర్చడం కోసం ఆయా విభాగాలకు విద్య, ఆరోగ్య సంరక్షణ,నైపుణ్యాభివృద్ధికి ప్రాధాన్యతనిచ్చే ఎన్టిపిసి నుంచి రూ.12.17 కోట్లు సిఎస్ఆర్ నిధులు మంజూరు చేయాలని ఎంపీ విన్నవించారు. తన విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి మనోహర్ లాల్ నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చినట్లు ఎంపీ మహేష్ కుమార్ తెలిపారు.

# లింగ నిర్ధారణ చేస్తే చర్యలు

**:ఆర్డీఓ దాసిరాజు**




**నరసాపురం,మేజర్‌న్యూస్ :** ప్రభుత్వ నిబంధనల ప్రకారం లింగ నిర్ధారణ పరీక్షలు జరిపితే ఆయా స్కాన్ సెంటర్‌లు పై కఠిన చర్యలు తీసుకుంటాము అని ఆర్డీవో దాసి రాజు తెలిపారు. మంగళవారం స్థానిక ఆర్డీవో కార్యాలయంలో సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్కానింగ్ సెంటర్ లు లింగ నిర్ధారణ పరీక్షలు చేయుచున్నారు అని ఫిర్యాదులు వస్తే కేసు లు ఫైల్ చేస్తాము అని హెచ్చరించారు. లింగ నిర్ధారణ పరీక్షలు కు పాల్పడిన వైద్యులుకు చట్టప్రకారం మొదటి తప్పు కు 3 సం లు జైలుశిక్ష, రూ. 50వేలుజరిమాన తో పాటు భారత వైద్య మండలి నందు వైద్యుల ధృవీకరణ పత్రం 5 సం లు వరకు తొలగించబడుతుంది అని తెలిపారు.

ఇలా ఒకసారి కాకుండా తదుపరి లింగ నిర్ధారణ పరీక్షలు పాల్పడితే 5 సం లు జైలుశిక్ష, రూ.1 లక్ష జరిమాన భారత్ వైద్య మండలి నందు శాశ్వతంగా వైద్య ధృవీకరణ పత్రం తొలగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్, డిప్యూటీ డిఎంఅండ్ హెచ్ ఓ వరప్రసాద్, చల్లా దానయ్య నాయుడు,నళిని కల్యాణి దేవి, పులపర్తి ప్రతాప్ ,జి హరిబాబు హెల్త్ ఎడ్యుకేటర్ ఆర్ ప్రసన్న కుమార్, యమ్ నాగమణి, వై విజయ్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు పరీక్షలలో విజయం సాధించాలి



**కైకలూరు, మేజర్‌న్యూస్ :** నిమ్మగడ్డ నాగభూషణం ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆటపాక కైకలూరు నందు మంగళవారం పాఠశాలలో చదువుతున్న 135 మంది పదవ తరగతి విద్యార్థులకు నడిపల్లి సత్యనారాయణ, నడిపల్లి దేవి వీరు వశిష్ట మహిళ సంక్షేమఅభివృద్ధి సంస్థ ద్వారా విద్యార్థులకు ప్యాడ్స్ పెన్నులు,పెన్సిల్లు, చాక్లెట్లు అంద జేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ హెచ్ఎంఎన్. సుభాషిణి పిఎస్ ఉపాధ్యాయులు పి.అజయ్,జి శ్రీవల్లి,ఆంగ్ల ఉపాధ్యాయులు సిహెచ్ సురేష్ ఉపాధ్యాయ ఉపాధ్యాయ తర సిబ్బంది పాల్గొన్నారు. విద్యార్థులు చదువులో ఒత్తిడి తట్టుకొని పరీక్షల్లో విజయం సాధించేందుకు కావలసిన విలువైన సలహాలు సూచనలు ఇచ్చారు.

# సొంత ఊరిని మరచిపోని మాగంటి మురళీమోహన్





**– చాటపర్రులో ఎమ్మెల్యేలు చింతమనేని, బడేటి**

**ఏలూరు రూరల్,మేజర్ న్యూస్ :** ఏలూరు రూరల్ మండలం చాటపర్రు గ్రామంలో మాజీ పార్లమెంటు సభ్యులు, ప్రముఖ సినీ నటులు, జయభేరి సంస్థల అధినేత మాగంటి మురళీమోహన్ గృహప్రవేశ కార్యక్రమంలో స్థానిక కూటమి నాయకులతో కలిసి ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు. ఎమ్మెల్యే ప్రభాకర్ మాట్లాడుతూ ‘సొంత ఊరుపై,పుట్టి పెరిగిన ఇంటిపై మురళీ మోహన్ అభిమానం ఎంతో అభినందనీయం అని అన్నారు. ప్రముఖ భవన నిర్మాణ సంస్థ అయిన జయభేరి సంస్థ అధినేత మాగంటి మురళీమోహన్ తన పూర్వీకుల ఇంటిని ఎంతో అభిమానంతో తిరిగి పునర్నిర్మించుకుని తన భావితరాలకు కూడా అందించాలని భావించడం ఎంత అభినందనీయమని అన్నారు. ఈ సందర్భంగా మురళీ మోహన్ చేస్తున్న పలు సేవా కార్యక్రమాలను అభినందించారు. జీవితంలో మనం ఎవరు ఎంత ఎత్తుకు ఎదిగినా ఎక్కడకు వెళ్ళినా కన్న తల్లిని, సొంత ఊరును ఎప్పటికీ మర్చిపోకూడదు అన్నారు.

– మురళీమోహన్‌తో ఎమ్మెల్యే బడేటి – కాగా చాటపర్రు గ్రామంలో మాజీ పార్లమెంట్ సభ్యులు మాగంటి మురళీమోహన్ ని వారి గృహానికి వెళ్లిమర్యాదపూర్వకంగా శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి) కలుసుకున్నారు. ఈ సందర్భంగా యోగ క్షేమాలు మాట్లాడుకున్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రి కమిటీ ఏర్పాటు : అధ్యక్షులుగా ఎమ్మెల్యే నాయకర్



నర్సాపురం,మేజర్ న్యూస్: శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ అధ్యక్షులుగా నరసాపురం పట్టణ గవర్నమెంట్ హాస్పిటల్ అభివృద్ధి కమిటీని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మంగళవారం ఆస్పత్రిలో బొమ్మిడి నాయకర్ అధ్యక్షతన సమావేశం జరిగింది. నరసాపురానికి చెందిన డా”. మాదంశెట్టి కోటేశ్వరరావు, పోలిశెట్టి పుష్ప నలిని, కాగిత వేంకటేశ్వర రావు, శంకరపు వేంకటేశ్వర్లు, ఎనుముల సతీష్‌లను కమిటీ సభ్యులుగా అవకాశం కల్పించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ నాయకర్ మాట్లాడుతూ పేదల కోసం అన్ని ఏర్పాట్లు ఆసుపత్రిలో చేసామని నూతనంగా నియమించిన కమిటీ ఆసుపత్రి అభివృద్ధితో పాటు,పేదలకు వైద్య సేవలు అందించడంలో కీలకపాత్ర పోషించాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నియోజకవర్గ కన్వీనర్ మేకల సతీష్,బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి పులపర్తి వేంకటేశ్వర రావు,హాస్పిటల్ సూపర్డెంట్ డా’ సుప్రియ, వలవల నాని, గంట కృష్ణ,ఆకన చంద్రశేఖర్ హాస్పటల్ సిబ్బంది నియోజవర్గ జనసేన, టిడిపి, బిజెపి నాయకులు జనసైనికులు వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## జాబ్ మేళాలో 11 మందికి ఉద్యోగాలు

**కామవరపుకోట, మేజర్ న్యూస్ :** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, సీడాప్,జిల్లా ఉపాధి కార్యాలయం సంయుక్త అధ్వర్యంలో మహిళా ప్రాంగణం,తడికలపూడి,ఏలూరు జిల్లా నందు ఈ నెల 11వ తేదీ మంగళవారం నిర్వహించిన జాబ్ మేళా 31కు యువత హాజరు కాగా 11 మంది వివిధ కొలువులకు ఎంపిక చేసినట్లు జిల్లా నైపుణ్యభివృది సంస్థ అధికారి ఎన్. జితేంద్ర బాబు, తెలిపారు. ఈ జాబ్ మేళా లో ముత్తూట్ ఫైనాన్స్, మోహన్ స్పిన్టెక్ కంపెనీల ప్రతి నిధులు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో రెబెకా శామ్యూల్ ,కోఆర్డినేటర్ రవి శ్యామ్, కార్తీక్, పాల్గొన్నారు.

## హామీల అమలులో కూటమి ప్రభుత్వం విఫలం



**ఇరగవరం,మేజర్‌న్యూస్ :** హామీల పేరుతొ గద్దెకెక్కిన కూటమి నాయకులు అమలులో విఫలమయ్యారని సి.పి.ఎం జిల్లా కార్యదర్శి జుత్తిగ గోపాలన్ విమర్శించారు. మంగళవారం ఏర్పాటు చేసిన ప్రజా చైతన్య యాత్రలో అయన మాట్లాడారు. మండలంలోని ఓగిడి, కొత్తపాడు, ఇరగవరం, ఎర్రయిచెర్వు గ్రామాల్లో నిర్మించిన ప్రభుత్వ ఇళ్లను, ఇళ్లస్థలాలను పరిశీలించారు. గత ప్రభుత్వంలో నిర్మించిన ఇళ్లకు త్రాగునీరు, డ్రైనేజివ్యవస్థ,విద్యుత్ సౌకర్యం మొదలగు మౌలిక సదుపాయాలుపై స్థానికులను అడిగి తెలుసుకున్నారు. కూటమి ప్రభుత్వం ఓటమి భయంతో ప్రజలను హామీల పేరుతో మోసం చేసి కనీసం వసతులు కల్పించాలదాని ఆవేదన వ్యక్తంచేశారు. పట్టణ ప్రాంతాలలో 2సెంట్లు ఇళ్ల స్థలం, గ్రామీణ ప్రాంతాలలో 3సెంట్లలో ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని డిమాండు చేసారు. ఇప్పటికే ఇల్లు నిర్మించుకున్న లబ్ధిదారులకు సక్రమంగా బిల్లులు చెల్లించకుండా కాలయాపన చేయడం దురదృష్టకరం అన్నారు. ప్రజలకు మౌలిక సదుపాయాలు, హామీల అమలు తదితర డిమాండ్లపై ఈ నెల 17వ తేదీన చలో కలెక్టరెట్ కార్యక్రమం నిర్వహిస్తామని చెప్పారు అనంతరం మండలంలో సైకిల్ ర్యాలీ నిర్వహించారు కార్యక్రమంలో సి.పి.ఎం జిల్లా కమిటీ సభ్యులు కామన మునిస్వామి, పార్టీ సభ్యులు ఇల్లిందలపర్తి సత్యనారాయణ, ఇ.ముసలయ్య,డి.నాగబాబు.పాలా సత్యనారాయణ, జత్తిగ రామాంజనేయులు, పిల్లి కోటేశ్వరావు, పెచ్చేటి నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.